అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో




సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 123 | ఆదివారం 08-11-2026 | ఎడిటర్: ఎన్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00



జవాన్లతో దీపావళి వేడుకలు జరుపుకుంటా ప్రధాని మోదీ

- సైనికులతో దీపావళి జరుపుకోవడం ఆనవాయితీగా మారింది
- దేశ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి
- ప్రతి ఒక్కరికీ శాంతి, సిరిసంపదలు కలగాలి
- చీకటిపై వెలుగు.. చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి

5. ఈ ఏడాది కూడా జవాన్ల మధ్యే పండుగ సంబరాలు

2 లో

మేం ఓడినా

ప్రజల మనసులను గెలుచుకున్నాం

- స్థానిక ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపణ
- అధికార బలంతో ఎన్నికలు గెలవొచ్చు.. ప్రజల విశ్వాసాన్ని గెలవలేరు
- ఎన్నికల అక్రమాలపై మా పోరాటం మరింత దృఢంగా కొనసాగుతుంది
- పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలకు జగన్ అభినందనలు
- మాజీ సీఎం వైఎస్ జగన్

- నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శ

- చంద్రబాబు గెలిచి నైతికంగా ఓడిపోయారు: వైఎస్ జగన్



తాడేపల్లి, **సత్యదీపిక ఉదయం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయని, నామినేషన్ల నుంచి పోలింగ్ వరకూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూనే ఉన్నారని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు గెలిచి నైతికంగా ఓడిపోయారని, తాము ఓడిపోయినా ప్రజల మనసులు గెలుచుకున్నామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకూ ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీ చేశాడో చూశాం. అక్కడితో ఆగకుండా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ మాదిరిగానే, ఇవాళ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌లో అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పలు జిల్లాల్లో అడ్డగోలుగా

మిగతా 2లో

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



2లో

- అజ్ఞానపు చీకట్లు తొలగి జ్ఞాన కాంతులు రావాలి
- ప్రజల కష్టాలు తొలగి సర్వ సంపదలు చేకూరాలి
- రాష్ట్రం తిరిగి ప్రగతి పథంలో పయనించాలి
- బాణాసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

400కు పైగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములతో చైనా బలం

- 400కు పైగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములతో చైనా బలం
- హిందూ మహాసముద్రంలోనూ పట్టు సాధించేందుకు డ్రాగన్ వ్యూహం



2లో



రాయచోటిలో కూటమిది చారిత్రాత్మక విజయం

-ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు
-ఆరు మండలాల్లోనూ ఎంపీపీ స్థానాలు సొంతం
-ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం
---మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

2లో

వీఆర్ఎస్ శిక్ష కాదు.. ఉద్యోగిపై మచ్చ కాదు!

- ప్రజాప్రయోజనాలే ప్రాతిపదికగా స్వచ్ఛంద ఉద్యోగ విరమణ నిర్ణయం
- సుప్రీంకోర్టు సంచలన స్పష్టీకరణ
- ఉద్యోగి పనితీరు, నిజాయితీ, సర్వీస్ రికార్డులే కీలకం
- ఊహాగానాలతో వీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంటే కుదరదు



2లో

ఈ20 పేరుతో ఇదేం 420..!



- పెట్రోల్‌లో ఇథనాల్ మోతాదుపై దేశవ్యాప్త దుమారం
- 20 శాతం నిబంధనకు తూట్లు.. 31.2 శాతం వరకు కలిపారంటూ రాహుల్ ఆరోపణ
- మైలేజీ తగ్గితే బాధ్యత ఎవరిది? కేంద్రానికి సూటి ప్రశ్న
- కర్ణాటకలో 14 నమూనాల పరీక్ష.. 11లో అధిక ఇథనాల్ ఉన్నట్లు వెల్లడి
- ఐఓసీ నమూనాలో 31.2 శాతం.. హెచ్‌పీసీఎల్ నమూనాలో 30.5 శాతం!
- ఇంధనం ధర పూర్తిగా వసూలు చేస్తూ నాణ్యతను ఎందుకు వెల్లడించడం లేదు?
- ఇథనాల్ మిశ్రమంతో మైలేజీ తగ్గుతుందా? వాహనదారుల్లో ఆందోళన
- పాత వాహనాల ఇంజిన్లపై ప్రభావం పడుతుందంటూ అభ్యంతరాలు
- పెట్రోల్ బంకుల్లో ఇథనాల్ శాతాన్ని ప్రదర్శించాలని డిమాండ్
- రాహుల్ ఆరోపణలను ఖండించిన చమురు సంస్థలు
- బీఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగానే ఈ20 పెట్రోల్ సరఫరా: సంస్థల స్పష్టీకరణ
- రాజకీయ ఆరోపణలు.. చమురు సంస్థల ఖండనల మధ్య అసలు నిజమేది?

వివరాలు 2లో

మురసు తుఫాన్ నష్టం

సహాయక చర్యలపై సీఎం సమీక్ష

- ఈ నెల 9లోగా పంట నష్టం అంచనాలు పూర్తి చేయాలి
- ఉద్యాన పంటల నష్టం అంచనాలు 92 శాతం పూర్తి
- 1,825 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు
- దెబ్బతిన్న 7,850 విద్యుత్ స్తంభాల మరమ్మతులు పూర్తి
- 3.82 లక్షల కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ
-నిత్యావసరాల ధరల తగ్గింపు చర్యలపై దిశానిర్దేశం
- రేపటిలోగా సరుకుల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశం
- రైతుబజార్లలో కిలో ఉల్లిపాయలు రూ.35కే విక్రయం
- ధరల నియంత్రణకు 8 వేల క్వింటాళ్ల ఉల్లిపాయల దిగుమతి
- బియ్యం ధరల కట్టడికి మిల్లర్లు, వ్యాపారులతో చర్చలు
- నిబంధనలు ఉల్లంఘించిన 204 మంది వ్యాపారులపై కేసులు
- రైతుబజార్లలో రూ.50కే బియ్యం విక్రయాలు

- తుఫాన్ బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించాలి

- రేషన్ దుకాణాల్లో లీటరు పామాయిల్ రూ.125కే

- కిలో కందిపప్పు రూ.100, గోధుమ పిండి రూ.25కే అందించే ఏర్పాటు

అమరావతి, **సత్యదీపిక ఉదయం**

రాష్ట్రంలో మురసు తుఫాన్ ప్రభావం, తదనంతర సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న పరిహారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ తదితర కీలక శాఖల అధికారులతో మాట్లాడిన సీఎం, క్షేత్రస్థాయిలో చేపడుతున్న సహాయ పునరావాస చర్యలపై ఆరా తీశారు. తుఫాన్ ధాటికి కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, పునరుద్ధరణ పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీతో పాటు తక్షణ ఆర్థిక సాయం అందించే అంశంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పంట నష్టం అంచనాల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని

మురసు తుఫాన్ నష్టం, సహాయక చర్యలపై సీఎం సమీక్ష

అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దెబ్బతిన్న ఉద్యాన పంటలకు సంబంధించి దాదాపు 92 శాతం మేర అంచనాలు పూర్తయ్యాయని, వ్యవసాయ పంటలకు సంబంధించి ఈ నెల 9వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో నష్టాల అంచనా వేసే ప్రక్రియ ముగుస్తుందని అధికారులు వెల్లడించారు. రెండు తుఫాన్ల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, కూలిన స్తంభాలను తిరిగి ఏర్పాటు చేయడం వంటి పనులపై సీఎం ఆరా తీశారు. అర్నబ్ తుఫాన్ వల్ల సుమారు 30 వేల విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని, అన్ని గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరించినట్టు చెప్పారు. ఇక మురుసు తుఫాన్ వల్ల ప్రభావితమైన 1825 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టినట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. దెబ్బతిన్న 7850 విద్యుత్ స్తంభాలను బాగు చేసినట్టు వివరించారు. ఇక తుఫాన్ బాధితులకు నిత్యావసరాల పంపిణీ నిరంతరాయంగా సాగుతోందని తెలిపిన పౌర సరఫరాల శాఖ అధికారులు చెప్పారు. ఇప్పటి వరకు 3.82 లక్షల కుటుంబాలకు తుఫాన్ సహాయ చర్యల్లో భాగంగా నిత్యావసరాలను అందించామని వెల్లడించారు. రేపటిలోగా పూర్తి స్థాయిలో పంపిణీని పూర్తి చేస్తామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.

నిత్యావసరాల ధరలను అదుపు చేసేలా చర్యలు:

మరోవైపు మార్కెట్‌లో నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సీఎం ఆరా తీశారు. ఉల్లిపాయలు, బియ్యం, పామాయిల్, గోధుమ పిండి, కందిపప్పు వంటి వాటి ధరలను నియంత్రించడం తోపాటు కొన్ని నిత్యావసరాలను రేషన్ దుకాణాల్లో అందించే ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయని ముఖ్యమంత్రి అడిగారు. కిలో రూ.35కే ఉల్లిపాయలను రైతుబజార్ల ద్వారా పంపిణీ చేస్తున్నామని అధికారులు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా 8 వేల క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్లోకి దిగుమతి చేసుకున్నట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను అదుపులో ఉంచేలా నిరంతరం మిల్లర్లు, హోల్ సేల్ వ్యాపారస్తులను మాట్లాడుతున్నామని అధికారులు తెలిపారు. బహిరంగ మార్కెట్లో బీపీటీ సోనా- సాంబ-కేఎన్ఎం రకాల బియ్యాన్ని రూ. 66కు, హెచ్ఎంటీ-ఆర్ఎన్ఆర్ రకాల బియ్యాన్ని రూ. 76కు, జై శ్రీరామ్ రకాన్ని రూ. 82కు, కామన్ వెరైటీలను రూ.47కు విక్రయించేందుకు వ్యాపారస్తులు అంగీకరించారని తెలిపారు. దీంతో పాటు ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన 204 వ్యాపారస్తులపై కేసులు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. ధరణి బ్రాండ్ బియ్యాన్ని రైతు బజార్లల్లో అందుబాటులో ఉంచనున్నట్టు చెప్పారు. బహిరంగ మార్కెట్లో రూ. 70లకు విక్రయిస్తున్న బియ్యాన్ని రైతు బజార్లల్లో రూ. 50లకు అందుబాటులోకి



తెచ్చామని, అలాగే బీపీటీ రకం బియ్యాన్ని రూ.49లకు విక్రయిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 150 కౌంటర్ల ద్వారా 27,430 క్వింటాళ్ల బియ్యాన్ని 1.03 లక్షల కుటుంబాలు వినియోగించుకున్నట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. రూ. 125కు లీటర్ పామాయిల్, రూ. 100కు కిలో కందిపప్పు, రూ. 25కు కిలో గోధుమ పిండిని రేషన్ దుకాణాల ద్వారా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సమీక్షలో సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాయచోటిలో కూటమిది చారిత్రాత్మక విజయం

రాయచోటి,

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. శనివారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో విజయం సాధిస్తున్నారని, ముఖ్యంగా రాయలసీమలో కూటమికి అనూహ్య ప్రజాదరణ లభించిందని తెలిపారు. ఈ విజయం కేవలం కూటమి ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజల విజయమని అభివర్ణించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఎన్నికలకు, ప్రస్తుత ప్రభుత్వంలో జరిగిన ఎన్నికలకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికలు నిర్వహించామని పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గ రాజకీయ చరిత్రలో కూటమి సాధించిన విజయం చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి అన్నారు. రాయచోటి మున్సిపాలిటీలోని 44 స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. 2005లో మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి తొలిసారిగా రాయచోటిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేశామని పేర్కొన్నారు. అదేవిధంగా రాయచోటి నియోజకవర్గంలోని 67 ఎంపీటీసీ స్థానాలను కూటమి కైవసం చేసుకుందని చెప్పారు. వీటిలో 66 స్థానాలు ముందుగానే ఏకగ్రీవం కాగా, మిగిలిన ఒక స్థానంలోనూ కూటమి అభ్యర్థి ఘన విజయం సాధించారని వివరించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎంపీపీ స్థానాలను సైతం కైవసం చేసుకున్నామని తెలిపారు. అన్నమయ్య జిల్లావ్యాప్తంగా జడ్పీటీసీ స్థానాల్లో కూటమి ప్రభంజనం సృష్టించిందని, రాయచోటి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీలతో విజయం సాధించామని పేర్కొన్నారు.

ఈ20 పేరుతో ఇదేం 420..!

న్యూఢిల్లీ, నవంబర్ 07

పెట్రోల్ బంకులో ఇంధనం కొడుతున్నది ఈ20 పెట్రోలా..? లేక వినియోగదారుల జేబులకు చిల్లు పెట్టే 420 వ్యవహారమా..? దేశవ్యాప్తంగా ఇప్పుడు ఇదే ప్రశ్న తీవ్ర చర్చకు దారితీస్తోంది. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలుపుతున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతుండగా.. అంతకుమించి మిశ్రమం జరుగుతోందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. కర్ణాటకలోని ఏడు జిల్లాల నుంచి సేకరించిన 14 పెట్రోల్ నమూనాలను పరీక్షించగా.. 11 నమూనాల్లో నిర్దేశిత 20 శాతం పరిమితిని మించి ఇథనాల్ ఉన్నట్లు వెల్లడైందని పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నమూనాలో ఏకంగా 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం నమూనాలో 30.5 శాతం ఇథనాల్ ఉన్నట్లు ఆరోపించారు. మరి ఈ అదనపు మిశ్రమానికి బాధ్యత ఎవరిది? కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటోందంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ20 కాస్తా 420గా మారిందంటూ ప్రభుత్వ విధానంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

వాహనదారులకు మైలేజీ షాక్!

ఇంధన ధర మాత్రం పూర్తిగా వసూలు చేస్తూ.. అందులో ఎంత శాతం ఇథనాల్ కలుపుతున్నారో వినియోగదారులకు ఎందుకు వెల్లడించడం లేదని రాహుల్ ప్రశ్నించారు. వాహన సామర్థ్యానికి మించిన ఇథనాల్ మిశ్రమం వినియోగిస్తే మైలేజీ తగ్గడం, ఇంజిన్ పనితీరుపై ప్రభావం పడటం వంటి సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ20 ఇంధనానికి అనుకూలంగా రూపొందించని పాత వాహనాల యజమానులు అదనపు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఒకవైపు పెట్రోల్ ధరల భారం.. మరోవైపు మైలేజీ తగ్గుదల, మరమ్మతుల ఖర్చులు.. ఇలా సామాన్య వాహనదారులపై రెండు వైపులా భారం పడుతోందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పెట్రోల్ బంకుల్లో ఇథనాల్ శాతాన్ని తప్పనిసరిగా ప్రదర్శించాలని, నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీని డిమాండ్ చేశారు.

ఆరోపణలు అవాస్తవం: చమురు సంస్థలు

మరోవైపు రాహుల్ గాంధీ ఆరోపణలను చమురు సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం సంస్థలు తాము సరఫరా చేస్తున్న ఈ20 పెట్రోల్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ఐఎస్ 17021 ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని స్పష్టం చేశాయి.

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సిబ్బందితో కలసి రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ దీపావళి వేడుకలు..!

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత వాయుసేన సిబ్బందితో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. పశ్చిమబెంగాల్ (జైవర్ దీవఅస్త్రుశ్రీ) లోని బాగ్‌డోగ్రా ఎయిర్‌ఫీల్డ్‌లో నిర్వహించిన వేడుకల్లో సైనికులకు ఆయన మిఠాయిలుపంచిపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భారత వైమానిక దళ సిబ్బంది ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు.మన సాయుధ దళాలు సరిహద్దుల్లో రేయింబవళ్లు కాపలాగా ఉండటం వల్లే, దేశ ప్రజలు ప్రతి పండగను ఆనందంగా, స్వేచ్ఛగా జరుపుకొంటున్నారని తెలిపారు. వారు చూపే ధైర్యం, నిస్వార్థ సేవకు యావత్ దేశం ఎంతో గర్వపడుతోందన్నారు. 'ఆపరేషన్ సింధూర్' తో మన వాయుసేన శక్తి ప్రపంచానికి తెలిసిందన్నారు. సైనికులలో ధైర్యం, క్రమశిక్షణ లేకపోతే అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా అది నిష్ప్రయోజనమేనని చెప్పారు.మన సాయుధ దళాలు క్రమశిక్షణకు మారుపేరని, క్రమశిక్షణ ఒక సాధారణ సైనికుడిని అసాధారణ యోధుడిగా మారుస్తుందని అన్నారు. అదే సమయంలో డ్రోన్‌లు, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలతో సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలతో సాయుధ దళాలను సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. భవిష్యత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి మన సైనికులు డ్రోన్‌లు ప్రయోగించడం, సైబర్ సెక్యూరిటీ వంటి కొత్త యుద్ధ పద్ధతులను నేర్చుకుంటున్నారు.

రాబోయే రోజుల్లో సాంకేతికనే ఆయుధంగా చేసుకునేలా మన దళాలు మరింత మెరుగవ్వాలని, మీ అందరి సహకారంతో భారత్ మరింత ముందుకు వెళుందని తనకు పూర్తి నమ్మకం ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశంలో పెరుగుతున్న రక్షణ ఉత్పాదక సామర్థ్యాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషివల్లే దేశీయ స్టార్టప్‌లు, పరిశ్రమలు, డ్రోన్‌లు, డ్రోన్ నిరోధక వ్యవస్థలు, సైనికుల కోసం అధునాతన పరికరాలను అభివృద్ధి చేస్తున్నాయన్నారు.

400కు పైగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములతో చైనా బలం

బీజింగ్: చైనా తన నౌకాదళాన్ని అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే భారీగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములతో ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాదళంగా అవతరించింది. అమెరికా గణాంకాల ప్రకారం చైనా వద్ద ఇప్పుడు 400కు పైగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములు ఉన్నాయి. నౌకల సంఖ్య పరంగా ఇది అమెరికా నౌకాదళం కంటే సుమారు 35 శాతం ఎక్కువ. ప్రస్తుతం చైనా వద్ద మూడు విమాన వాహక నౌకలు సేవలందిస్తున్నాయి. మరో విమాన వాహక నౌక నిర్మాణంలో ఉంది. అయితే, ఇది అణుశక్తితో పనిచేసే అవకాశం ఉందని పాశ్చాత్య దేశాల రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

చైనా పెరుగుతున్న సముద్ర సైనిక బలం ఇప్పుడు అమెరికా రక్షణ రంగ వ్యూహకర్తలకు ఆందోళన కలిగిస్తోంది. రోజూ సుమారు 100 చైనా నౌకలు ఆసియాలోని కీలక సముద్ర మార్గాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఓ నివేదిక పేర్కొంది. చైనా నౌకాదళ కార్యకలాపాలు దక్షిణ చైనా సముద్రం, తైవాన్ పరిసరాలకే పరిమితం కావడం లేదు. ఫిలిప్పీన్స్ తూర్పు ప్రాంతం, జపాన్ దక్షిణ తీర ప్రాంతాలతో



పాటు పశ్చిమ పసిఫిక్, గల్ఫ్ ఆఫ్ ఏడెన్ వరకు విస్తరిస్తున్నాయి. భారత మహాసముద్రంలోనూ తన ఉనికిని పెంచుకునే దిశగా చైనా అడుగులు వేస్తోంది. భవిష్యత్తులో ఆ దేశ జలాంతర్గాములు హిందూ మహాసముద్రంలో తరచుగా కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉందని అమెరికా నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద వాణిజ్య నౌకల తయారీ దేశంగా చైనా కొనసాగుతోంది. ప్రపంచ వాణిజ్య నౌకల ఉత్పత్తిలో సగానికి పైగా వాటా ఆ దేశానిదే. ఇదే భారీ నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని యుద్ధ నౌకల తయారీకి ఉపయోగిస్తోంది. షాంఘై సమీపంలోని చాంగ్‌షింగ్ దీవిలో ఉన్న నౌకా నిర్మాణ కేంద్రాల్లో ఒకేసారి యుద్ధ నౌకలు, డిస్ట్రాయర్లు, ఫ్రిగేట్లు, జలాంతర్గాములను నిర్మిస్తున్నారు. 2020 నుంచి ఇప్పటివరకు చైనా 71 ప్రధాన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను తన నౌకాదళంలో చేర్చినట్లు అమెరికా గణాంకాలను ఉటంకిస్తూ నివేదిక వెల్లడించింది.సముద్ర మార్గాలపై పట్టు సాధించడం, వివాదాస్పద ప్రాంతాల్లో తమ ఆధిపత్యాన్ని పెంచుకోవడం చైనా వ్యూహంలో కీలకంగా మారింది. తైవాన్‌ను తమ ఆధీనంలోకి తీసుకోవాలన్న లక్ష్యంతో పాటు, భవిష్యత్తులో అమెరికా సైనిక జోక్యాన్ని అడ్డుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాలని చైనా భావిస్తోంది. మరోవైపు జపాన్, తైవాన్, ఫిలిప్పీన్స్ వంటి మిత్రదేశాల ప్రయోజనాలను కాపాడుతూ చైనా ఆధిపత్యాన్ని నియంత్రించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. దీంతో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఇరు దేశాల మధ్య నౌకాదళ పోటీ మరింత పెరుగుతోంది. ఈ పరిణామాలు అంతర్జాతీయ సముద్ర వాణిజ్యం, ప్రాంతీయ భద్రతపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

వీఆర్ఎస్ శిక్ష కాదు.. ఉద్యోగిపై మచ్చ కాదు!

న్యూఢిల్లీ, నవంబర్ 07

ప్రభుత్వ ఉద్యోగుల స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (వీఆర్ఎస్) వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వీఆర్ఎస్ అనేది శిక్షాత్మక చర్య కాదని, ఉద్యోగి ప్రవర్తనపై మచ్చ వేసే నిర్ణయంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ప్రభుత్వ సేవల్లో ఉద్యోగిని కొనసాగించడం ప్రజాప్రయోజనాలకు అనుకూలంగా లేదని అధికారులు భావించినప్పుడు, నిబంధనలకు లోబడి వీఆర్ఎస్ అమలు చేయవచ్చని తేల్చిచెప్పింది. అయితే ఈ నిర్ణయం వ్యక్తిగత అభిప్రాయాలు, ఊహాగానాల ఆధారంగా కాకుండా స్పష్టమైన వాస్తవాలు, ఆధారాలతో కూడినదై ఉండాలని పేర్కొంది.రికార్డులే ప్రామాణికం: ఉద్యోగి వార్షిక రహస్య నివేదికలు, నిజాయితీ, పనితీరు, సామర్థ్యం, మొత్తం సర్వీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వీఆర్ఎస్‌పై నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఉద్యోగిని 'డెడ్‌వుడ్'గా పరిగణించే సందర్భంలోనూ అందుకు తగిన ఆధారాలు అధికారిక రికార్డుల్లో ఉండాలని పేర్కొంది.

సమానత్వం పేరుతో వాదన చెల్లదు: తమతో సమాన పరిస్థితుల్లో ఉన్న ఇతర ఉద్యోగులకు వీఆర్ఎస్ అమలు చేయకుండా తమకే ఎందుకు వర్తింపజేశారని ఉద్యోగులు చేసిన వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రతి ఉద్యోగి పనితీరు, నిజాయితీ, సామర్థ్యాన్ని విడివిడిగా అంచనా వేయాల్సి ఉంటుందని తెలిపింది. ఒకరికి వీఆర్ఎస్ ఇచ్చి మరొకరికి ఇవ్వకపోవడం మాత్రమే వివక్ష కిందకు రాదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం 'నెగెటివ్ ఈక్వాలిటీ'ని చట్టం గుర్తించదని స్పష్టం చేసింది.

న్యాయస్థానాల జోక్యం పరిమితం: ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించిందా..? అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిందా..? సహేతుకమైన నిర్ణయం తీసుకుందా? అనే అంశాలనే న్యాయస్థానాలు పరిశీలించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. 2017లో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ఆధారంగా 14 మంది ఉద్యోగుల్లో ఐదుగురికి వీఆర్ఎస్ అమలు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.

మేం ఓడినా ప్రజల మనసులను గెలుచుకున్నాం

ఫలితాలను తారుమారుచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని పదేపదే ఖూనీచేస్తున్నారు. అందుకే చంద్రబాబు గెలిచి, నైతికంగా ఓడిపోయారు. మేం ఓడినా, ప్రజల మనసులను గెలుచుకున్నాం.అధికార బలంతో ఎన్నికలను గెలవొచ్చు. కానీ ప్రజల విశ్వాసాన్ని గెలవలేరు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయొచ్చు, కానీ ప్రజల ఆకాంక్షలను అణచివేయలేరు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎన్ని దాడులు జరిగినా, ఎన్ని నిర్బంధాలు విధించినా వెనుకడుగు వేయకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరీ ముఖ్యంగా మహిళలకు మరోసారి అభినందనలు. ఇదే స్ఫూర్తితో మా పోరాటాలు మరింత దృఢంగా కొనసాగుతాయి. ప్రజల ఆశీస్సులతో దృఢమైన నమ్మకం, అచంచల విశ్వాసంతో ఈ ప్రయాణం ముందుకు సాగుతుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

జవాన్లతో దీపావళి వేడుకలు జరుపుకుంటా: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది కూడా సైనికులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా మోదీ వీడియో సందేశాన్ని విడుదల చేశారు .దీపావళి వెలుగుల పండుగ అని, చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశమంతా దీపాల కాంతులతో వెలిగిపోతున్న ఈ పర్వదినం ప్రతి ఒక్కరి భవిష్యత్తులో ఆనందం, శాంతి, శ్రేయస్సును నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఏడాది భారత సైనికులతో కలిసి దీపావళి జరుపుకోవడం తనకు సంప్రదాయంగా మారిందని, ఈ ఏడాది కూడా ఆ ఆనవాయితీని కొనసాగిస్తానని మోదీ తెలిపారు.

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

హైదరాబాద్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అజ్ఞానపు చీకట్లను తొలగించుకుని జ్ఞాన కాంతులను ఆహ్వానించాలనే సందేశాన్ని దీపావళి పండుగ మనకందిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగి, సర్వ సంపదలు చేకూరేలా, రాష్ట్రం తిరిగి ప్రగతి పథంలో పయనించేలా లక్ష్మీదేవి అమ్మవారు ప్రజలపై కరుణాకటాక్షాలు అందించాలని ప్రార్థించారు. బాణాసంచా కాల్చే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ కుటుంబ సభ్యులందరూ పండుగ సంబురాలు నిర్వహించుకోవాలని సూచించారు.

ప్రజలకు అయోడిన్ టాబ్లెట్‌లు పంచుతున్న ఇరాన్.. ఎందుకో తెలుసా..?



ఇరాన్ సర్కారు ప్రజలకు అయోడిన్ టాబ్లెట్‌లు పంచుతున్నది. యుద్ధరంగంలో ఉన్న తమకు ఎప్పుడు ఎలాంటి పరిస్థితి ఎదురవుతుందో తెలియక ముం దుజాగ్రత్త చర్యకు పూనుకుంది. అయితే యుద్ధానికి, అయోడిన్ టాబ్లెట్లకు సంబంధం ఏమిటని మీరు అనుమానిస్తున్నారా..? కానీ ఆ రెండింటికీ సంబంధం ఉన్నది. ఆ సంబంధం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..యుద్ధంలో భాగంగా అమెరికా ఇప్పటికే ఇరాన్‌పై భీకర దాడులకు పాల్పడింది. ఈ క్రమంలోనే మళ్లీ దాడులు చేస్తామని సంకేతాలు కూడా ఇస్తున్నది. అమెరికా మళ్లీ దాడులు గనుక చేస్తే ఇరాన్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. అణుకేంద్రాలపై డ్రోన్, మిస్సైల్ దాడులు జరిగినప్పుడు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర రేడియేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉన్నది. అయోడిన్ టాబ్లెట్‌లు యాంటీ రేడియేషన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందుకే అణుకేంద్రాలకు సమీపంలోని ప్రజలకు ముందు జాగ్రత్తగా ఇరాన్ అయోడిన్ టాబ్లెట్‌లు పంచుతున్నది.

కే జెపురంలో కూటమిది చారిత్రాత్మక విజయం

- ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం.. అభివృద్ధిని కొనసాగిస్తాం





అనకాపల్లి నవంబర్ :07(సత్యదీపిక ఉదయం బ్యూరో)
రాష్ట్రవ్యాప్తంగా జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని కే జెపురం కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు రాపెటి రాజశేఖర్ నాయుడు కర్రి నాగమణి అన్నారు.కే జె పురం ఎంపీటీసీ సిగ్మెంట్ 1 జనసేన పార్టీ అభ్యర్థి రాపెటి రాజశేఖర్ నాయుడు 127 ఓట్లు మెజారిటీతో మరియు సిగ్మెంట్ 2 నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కర్రి నాగమణి 193 ఓట్లు మెజారిటీతో గెలిపొందారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి అత్యధిక మెజారితో కూటమి అభ్యర్థులు ను గెలిపించిన గ్రామస్థులుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేసికుంటామని తెలిపారు....

మార్టూరు ఎంపీటీసీ టీడీపీ కైవసం

- ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం.. అభివృద్ధిని కొనసాగిస్తాం



అనకాపల్లి నవంబర్ :07(సత్యదీపిక ఉదయం బ్యూరో)
రాష్ట్రవ్యాప్తంగా జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని మార్టూరు కూటమి ఎంపీటీసీ అభ్యర్థి కరణం అప్పల శేను కరణం సూర్యకుమారి అన్నారు . ఎంపీటీసీ సిగ్మెంట్ వైయస్సార్ పార్టీ అభ్యర్థి కరణం రత్నం పై 170 ఓట్లు మెజారిటీతో మరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కరణం సూర్య కుమారి170 ఓట్లు మెజారిటీతో గెలిపొందారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి అత్యధిక మెజారితో కూటమి అభ్యర్థులు ను గెలిపించిన గ్రామస్థులుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేసికుంటామని తెలిపారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. శనివారం ఫలితాలు విడుదల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో విజయం సాధిస్తున్నారని, ముఖ్యంగా అనకాపల్లి నియోజకవర్గంలో కూటమికి అనూహ్య ప్రజాదరణ లభించిందని తెలిపారు. ఈ విజయం కేవలం కూటమి ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజల విజయమని అభివర్ణించారు.ప్రస్తుత ప్రభుత్వంలో జరిగిన ఎన్నికలకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికలు నిర్వహించామని పేర్కొన్నారు. కూటమి సాధించిన విజయం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సందర్భంగా మార్టూరు కూటమి నాయకులకు, గ్రామ ప్రజలకు, అభిమానులకు కార్యకర్తలకృతజ్ఞతలు తెలియజేశారు.

కాట్రేనికోన ఎంపీటీసీ - 1 లో పి.ఎస్.ఎన్. రాజుకు ఘన విజయం



కాట్రేనికోన, నవంబరు 07 (తూర్పు ఉదయం విలేకరి) :
కాట్రేనికోన మండల ఎంపీటీసీ--1 స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పి.ఎస్.ఎన్. రాజు కనీవినీ ఎరుగని రీతిలో భారీ మెజార్టీతో విజయం సాధించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోనూ ప్రత్యర్థులపై 25 ఓట్ల ఆధిక్యం సాధించిన ఆయన, తుది ఫలితాల్లో మొత్తం 1,520 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు.తనపై నమ్మకంతో ఓట్లు వేసి ఘన విజయాన్ని అందించిన ప్రజలకు పి.ఎస్.ఎన్. రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కోసం సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులు దాట్ల బుచ్చిబాబు, నాగిడి నాగేశ్వరరావు, త్సవటపల్లి నాగేంద్ర, చెల్లి సురేష్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని ఈ సందర్భంగా రాజు పేర్కొన్నారు.

గ్రంథ పాలకురాలు సునీత కు శోభిత్ వర్మ ట్రస్ట్ సత్కారం





కొత్తపేట, నవంబర్7.(సత్య దీపిక ఉదయం ప్రతినిధి)
కొత్తపేట ద్వితీయ శ్రేణి శాఖా గ్రంథాలయం గ్రంథపాలకురాలు కుంచే సునీత ను రాజమహేంద్రవరం కు చెందిన శోభిత్ వర్మ ఛారిటబుల్ ట్రస్ట్ శుక్రవారం రాత్రి ఘనంగా సత్కరించింది. విధినిర్వహణ తోబాటు తాను పనిచేస్తున్న గ్రంథాలయానికి దాతల సహకారం తో పెయింటింగ్ వేయించుట,40 కుర్చీలను సమకూర్చుట, గ్రంథాలయంలో జరిగే వివిధ కార్యక్రమాలకు సొంత ఖర్చు లతో విద్యార్థుల కు బహుమతులను సమకూర్చటం వంటి సేవా కార్యక్రమాలను గుర్తించి, ఆమెను సేవా రంగం లో మరింత ప్రోత్సహించేందుకు ఈ సత్కారాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. సునీత తో పాటు మరో కొంతమంది కళా కారులను, సేవ కులను సత్కరించారు. ఈసందర్భంగా పలువురు సునీత కు శుభాకాంక్షలు తెలియజేసారు.

తాళ్లపూడి మండలంలో కూటమి అభ్యర్థుల విజయకేతనం



తాళ్లపూడి 7 నవంబర్ సత్యదీపిక ఉదయం:-
తాళ్లపూడి మండలంలో కూటమి అభ్యర్థులను ఘనమైన మెజార్టీతో గెలిపించిన మండల ఓటర్లకు ఎంపీపీ అభ్యర్థి నామా నాగ శంకర రాణి భర్త, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండ బాబు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధిపదంలో నడుపుదామని ఆయన పేర్కొన్నారు.

తాళ్లపూడి మండల ఎంపిపి అభ్యర్థికి ఎమ్మెల్యే అభినందనలు



తాళ్లపూడి 7 నవంబర్ సత్యదీపిక ఉదయం:- తాళ్లపూడి మండల ఎంపీపీ అభ్యర్థి నామా నాగ శంకర రాణి, సొసైటీ అధ్యక్షులు నామా కొండ బాబు లను కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు అభినందించారు.
గెలుపు సాధించిన అనంతరం మర్యాద పూర్వకంగా నామా దంపతులు నియోజకవర్గ నాయకులు ఆంధ్రా షుగర్స్ జె.ఎం. డి అచ్చిబాబును, ఎమ్మెల్యే ను, ద్విసభ్య కమిటీ సభ్యులను కలిసారు. అనంతరం ఆయన తాళ్లపూడి మండలంలో కూటమి అభ్యర్థులను ఘనమైన మెజార్టీతో గెలిపించిన మండల ఓటర్లకు ఎంపీపీ అభ్యర్థి నామా నాగ శంకర రాణి భర్త, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి పదంలో నడుపుదామని ఆయన పేర్కొన్నారు.

ఐ. పోలవరం ఎంపీటీసీ ఎన్నికల్లో జనసేన, టీడీపీ అభ్యర్థుల విజయం



ఐ. పోలవరం, నవంబర్ 7 (సత్య దీపిక ఉదయం విలేకరి):డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ. పోలవరం మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.ఐ. పోలవరం ఎంపీటీసీ స్థానం నుంచి జనసేన పార్టీ అభ్యర్థి దేవు నాగమణి/రాంబాబు 509
ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. అదేవిధంగా మరో ఎంపీటీసీ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొంతు దేవి రాధిక/ప్రసాద్ 378 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఈ విజయాలతో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించిన అభ్యర్థులకు పలువురు అభినందనలు తెలిపారు.

ఎం.పి.టి.సి.గా నల్లి రాజబాబు ఘనవిజయం



సఖినేటిపల్లి, నవంబర్ 7, (సత్యదీపిక ఉదయం) నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో అంతర్వేదిపాలెం - 2 కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన శ్రీ నల్లి రాజబాబు ఘనవిజయం సాధించారు. చాలాకాలంగా రాజకీయాల్లో తిరగడం యువత పార్టీ శ్రేణులు అందరితో సత్సంబంధాలు కలుపుగోలుతనం లాంటి విషయాలు రాజబాబు విజయానికి దోహదం చేసాయి. అయితే అంతర్వేదిపాలెం ఎం.పి.టి.సి -1 గా వైసీపీ అభ్యర్థి నల్లి జితేంద్ర గెలుపొందడం విశేషం. అయినప్పటికీ సమీప ప్రత్యర్థి ప్రకాష్ రెడ్డి తన తండ్రి రాజకీయ నేపథ్యం పార్టీ ప్రభావం ఉపయోగపడుతుందని భావించి చిన్నవాడైనా బరిలో నిలిపింది. గ్రామస్థులు తెలుగుదేశం మరియు కూటమి నాయకులు రాజబాబు గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు.

2026లోనూ నో రిలీజ్.. మరి ఇంకెప్పుడు?



తెలుగులో చాలామంది హీరోలున్నారు. వీళ్లలో స్టార్ హీరోలని పక్కనబెడితే కొందరు మిడ్ రేంజ్ హీరోలకు ప్రేక్షకుల్లో మంచి ఆదరణే ఉంది. కానీ అందుకు తగ్గట్లు వాళ్లు సినిమాలు తీయట్లేదు. తీసినా సరే అవి థియేటర్లలో రిలీజ్ కావట్లేదు. అలాంటి ఓ చిత్రమే 'స్వయంభు'. నిఖిల్ హీరో. ఇంతకీ ఈ మూవీ ఏమైంది? రిలీజ్ చేస్తారా చేయరా?స్వామి రారా, కార్తికేయ, ఎక్కడిపోతావు చిన్నవాడ సినిమాలతో హిట్స్ కొట్టిన నిఖిల్.. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే 'స్వయంభు' అనే పాన్ ఇండియా సినిమాని మూడునాలుగేళ్ల క్రితం ప్రకటించాడు. 2023 ఆగస్టులోనే దీని షూటింగ్ మొదలైంది. ఇప్పటికి మూడేళ్లు గడిచిపోయాయి గానీ సదరు చిత్రం రిలీజ్ జాడలేకుండా పోయింది. ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందో తెలియని పరిస్థితి. ఈ ఏడాది ఫిబ్రవరిలో శివరాత్రికే 'స్వయంభు' రిలీజ్ చేసేస్తామని ప్రమోషన్లతో టీమ్ హడావుడి చేశారు. టీవీ షోల్లో పాల్గొని, పలు ఇంటర్వ్యూలు ఇచ్చారు. కానీ వాయిదా పడింది. వేసవికి వచ్చేస్తామని అన్నారు కానీ అదీ జరగలేదు. తర్వాత నుంచి టీమ్ సైలెంట్ అయిపోయింది. ఇప్పుడు నవంబరు నెల. మరో 50 రోజుల్లో 2026 పూర్తవుతుంది. ప్రాక్టికల్‌గా చూస్తే ఈ ఏడాదిలో రిలీజ్ అసాధ్యం. పోనీ వచ్చే ఏడాది వద్దామనుకుంటే సంక్రాంతి సీజన్ ఇప్పటికే ఫుల్ అయిపోయింది. ఫిబ్రవరి, మార్చి, ఆపై వేసవి బెర్తులు నిండిపోతున్నాయి. మరి 'స్వయంభు' ఎప్పుడొస్తుందో ఏంటో?'కార్తికేయ 2' హిట్ కాకముందు వరకు నిఖిల్ చేసిన సినిమాలు తెలుగులోనే రిలీజ్ అయ్యేవి. ఎప్పుడైతే ఈ పాన్ ఇండియా గోలలో పడ్డాడో అప్పటినుంచి రెగ్యులర్‌గా కనిపించకుండాపోయాడు. సాధారణ ప్రేక్షకులు చాలామంది ఇతడిని మర్చిపోయారు! 'స్వయంభు' కాకుండా రామ్ చరణ్ నిర్మాతగా 'ద ఇండియన్ హౌస్' అని ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు.రిలీజ్‌తో పాటు తన సినిమాలపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం నిఖిల్‌కి ఎంతైనా ఉంది!

సినిమా న్యూస్

నాగచైతన్య 'వృషకర్మ' ఫస్ట్ సింగిల్ వచ్చేసింది

నాగ చైతన్య హీరోగా నటిస్తున్న చిత్రం 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలో స్పర్ష్ శ్రీవాస్తవ విలన్‌గా నటిస్తున్నారు. బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర--సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.అయితే ఈ చిత్రం నుంచి స్వాగ్ ఆఫ్ అర్జున్ పేరుతో ఫస్ట్ లిరికల్ సాంగ్‌ని విడుదల చేసింది చిత్ర బృందం. కాగా ఈ మూవీకి అజనీష్ లోకనాథ్ సంగీతమందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిన చిత్రాల్లో ఒకటిగా ప్రచారం పొందుతున్న 'రామాయణ పార్ట్ 1' ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ పౌరాణిక దృశ్యకావ్యంపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా సినిమాలోని విజువల్ ఎఫెక్ట్స్, నటీనటుల ఎంపిక, నిర్మాణ వ్యయం

రూ.4 వేల కోట్ల బడ్జెట్ కాదు,రాముడు, సీత పాత్రల గొప్పతనంపై మాట్లాడాలి..



గురించి సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సల్మాన్ ఖాన్ తన తాజా చిత్రం 'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులు 'రామాయణ' సినిమా గురించి ప్రశ్నించగా ఆయన ఆసక్తికరంగా స్పందించారు.

'రామాయణం' గురించి మాట్లాడేటప్పుడు కేవలం రూ.4 వేల కోట్ల బడ్జెట్, విజువల్ ఎఫెక్ట్స్ గురించి మాత్రమే చర్చించడం సరైన విధానం కాదని సల్మాన్ అభిప్రాయపడ్డారు. రాముడు, సీత, రావణాసురుడు వంటి గొప్ప పాత్రల ప్రత్యేకత, వాటి వెనుక ఉన్న భావోద్వేగాలు, వాల్మీకి రామాయణంలోని మూల కథను తెరపై ఎలా ఆవిష్కరించారనే విషయాలపై ఎక్కువగా దృష్టి పెట్టాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా, గ్రాఫిక్స్ ఎంత అద్భుతంగా ఉన్నా కథలోని అసలు సారాంశమే ప్రేక్షకులకు గుర్తుండిపోతుందని ఆయన వ్యాఖ్యల సారాంశం.ఇదే సందర్భంలో తన 'మాతృభూమి' సినిమాలోని కథానాయకుడి పాత్ర గురించి కూడా సల్మాన్ మాట్లాడారు. శ్రీరాముడు కేవలం గొప్ప యోధుడు మాత్రమే కాదని, ఉత్తమ కుమారుడిగా, మంచి భర్తగా, బాధ్యతాయుతమైన వ్యక్తిగా



ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. శ్రీరాముడిలో కనిపించే ఈ గొప్ప లక్షణాలు తన 'మాతృభూమి' చిత్రంలోని కథానాయకుడి పాత్రలోనూ కనిపిస్తాయని సల్మాన్ వెల్లడించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ అభిమానుల్లో చర్చకు దారితీశాయి. దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. మహర్షి వాల్మీకి రామాయణం ఆధారంగా రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇందులో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి, రావణాసురుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. వీరితో పాటు రవి దూబే, అనుపమ్ ఖేర్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, వివేక్ ఒబెరాయ్, అరుణ్ గోవిల్, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

సూర్య కెరీర్‌లో అరుదైన రికార్డ్..

సూర్య నటించిన 'సీన్' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డు సృష్టించింది. తొలి రోజే తమిళంలో రూ.16.15 కోట్లు, తెలుగులో రూ.3 కోట్ల నెట్ వసూళ్లు సాధించి.. 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రాల ఓపెనింగ్ కలెక్షన్లను అధిగమించింది. మొత్తంగా రూ.19.15 కోట్ల నెట్‌తో సూర్య కెరీర్‌లోనే అత్యధిక తొలి రోజు వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. సూర్య కెరీర్‌లో అరుదైన రికార్డ్.. తొలి రోజు వసూళ్లలో 'సీన్' సరికొత్త సంచలనం!తమిళ స్టార్ హీరో సూర్య తన కెరీర్ లోనే రేర్ రికార్డ్ ను కైవసం చేసుకున్నాడు. ఈ యేడాది సూర్య నటించిన 'కరుప్పు' సినిమా మే 15వ తేదీ విడుదలైంది. అది రూ. 300 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. ఆ తర్వాత సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా రెండు వందల కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. ఇదే నేపథ్యంలో నవంబర్ 6న దీపావళి కానుకగా వచ్చిన 'సీన్' సైతం పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ బరిలో దూసుకుపోతోంది. దీపావళికి హిందీ సినిమా 'రామాయణం', నయనతార



'మహాశక్తి' కూడా విడుదలయ్యాయి. అయితే వాటికంటే మిన్నగా 'సీన్' సినిమాకు మంచి టాక్ వచ్చింది. చిత్రం ఏమంటే... సూర్య 'కరుప్పు, విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాల ఫస్ట్ డే కలెక్షన్స్ ను సైతం 'సీన్' క్రాస్ చేసి, కొత్త రికార్డును క్రియేట్ చేసింది

భాణాచంచా షాపులు ఫుల్! హుషారు నిల్!



తాళ్ళపూడి 7 నవంబర్ సత్యదీపిక ఉదయం:- తాళ్ళపూడి మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన భాణాసంచా దుకాణాలలో అమ్మకాలు మందకొండిగా సాగుతున్నాయని, ఎన్నో వ్యయ ప్రాయాసలు దాటి దుకాణములు ఏర్పాటు చేసామని, మొదటిరోజు అమ్మకాలు అశా జనకంగా లేవని దీపావళి వ్యాపారస్థులు గోకవరపు మాణిక్యం పేర్కొన్నారు. వరుస వర్షాలు కురవటంతో ఈ ఏడాది దీపావళికి ముందు రోజునే వ్యాపారాలు ప్రారంభించారు.గతవారం రోజులుగా తుపాను ప్రభావం కూడా అమ్మకాలపై చూపిందని అన్నారు. ఇటీవల మండలంలో కొవ్వాడ తాకిడి కూడా ప్రజలుపై ప్రభావం చూపి బాణాసంచా వ్యాపారాలు నెమ్మదించాయని చెప్పవచ్చు. దీపావళి రోజు అయినా మంచి అమ్మకాలు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే తాళ్ళపూడిలో ఆర్యవైశ్య సత్రం వద్ద భాణసంచా షాప్ లు ఏర్పాటు చేసారు.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

కొత్తపేట నియోజకవర్గంలో జడ్పీటీసీ స్థానాలపై కూటమి జోరు!

నాలుగు మండలాల్లోనూ జడ్పీటీసీ స్థానాలు కైవసం.. భారీ మెజారిటీలతో విజయం!



కొత్తపేట, నవంబర్ 7 (సత్యదీపిక ఉదయం ప్రతినిధి) : స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. కొత్తపేట మండలంలో జనసేన అభ్యర్థి గెలుపొందగా, మిగిలిన మూడు మండలాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు.

మండలాల వారీగా జడ్పీటీసీ ఫలితాలు:

కొత్తపేట మండలం: కూటమి జనసేన అభ్యర్థి యేలిశెట్టి రామకృష్ణ (చిన్న) 10,076 ఓట్ల భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారు.

రావులపాలెం మండలం: టీడీపీ అభ్యర్థి చిన్నం సత్యలక్ష్మి 5,417 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

ఆలమూరు మండలం: టీడీపీ అభ్యర్థి దొండపాటి సుబ్బరాజు 14,620 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.

ఆత్రేయపురం మండలం: టీడీపీ అభ్యర్థి గూడపాటి శ్రీనివాస్ 8,833 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

నియోజకవర్గంలోని నాలుగు జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో కూటమి శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమ య్యాయి. విజయం సాధించిన అభ్యర్థులకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

కడియం మండలం లో జడ్పీటీసీ ఎంపీటీసీ కూటమి హవా...

కడియం జడ్పీటీసీ అభ్యర్థి రత్నం మహేశ్వరీదేవి 11,500 ఓట్లు మెజారిటీ తో గెలుపు



కడియం నవంబర్07(సత్య దీపిక ఉదయం స్టాఫ్ రిపోర్టర్): కడియం మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో జనసేన పార్టీ 100శాతం సాధించింది.కడియం మండలంలో పోటీ చేసిన 8 స్థానాలకు గాను 8స్థానాల్లోనూ విజయం సాధించి సత్తా చాటింది. పోటీ చేసిన ప్రతి స్థానంలోనూ గెలుపొందడంతో జనసేన శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కడియం మండల జడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎన్నికల్లో ఘన విజయం అందించిన ఓటర్ మహాశయులకు, కూటమి అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన కూటమి జనసేన నాయకులు జడ్పిటిసి రత్నం మహేశ్వరి దేవి అయ్యప్ప.

బాణాసంచా షాపులు ఫుల్! హుషారు నిల్!



తాళ్ళపూడి, నవంబర్7 సత్యదీపిక ఉదయం :- తాళ్ళపూడి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన భాణాసంచా దుకాణాలలో అమ్మకాలు మంద కొండిగా సాగుతున్నాయని, ఎన్నో వ్యయ ప్రాయాసలు దాటి దుకాణములు ఏర్పాటు చేసామని, మొదటిరోజు అమ్మకాలు అశా జనకంగా లేవని దీపావళి వ్యాపారస్థులు గోకవరపు మాణిక్యం పేర్కొన్నారు. వరుస వర్షాలు కురవటంతో ఈ ఏడాది దీపావళికి ముందు రోజునే వ్యాపారాలు ప్రారంభిం చారు. గతవారం రోజులుగా తుపాను ప్రభావం కూడా అమ్మకాలపై చూపిందని అన్నారు. ఇటీవల మండలంలో కొవ్వాడ తాకిడి కూడా ప్రజ లుపై ప్రభావం చూపి బాణాసంచా వ్యాపారాలు నెమ్మదించాయని చెప్ప వచ్చు. దీపావళి రోజు అయినా మంచి అమ్మకాలు ఉంటాయని ఆశిస్తు న్నామన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే తాళ్ళపూడిలో ఆర్యవైశ్య సత్రం వద్ద భాణసంచా షాప్ లు ఏర్పాటు చేసారు.

భారీ మెజారిటీతో లింగోలు నాగ పావని ఘన విజయం

అమలాపురం రూరల్ జెడ్పీటీసీగా జనసేన అభ్యర్థిని విజయదుందుభి



అమలాపురం, నవంబర్ 7 (సత్యదీపిక ఉదయం ప్రతినిధి) : అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ మండలం జెడ్పీటీసీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిని లింగోలు నాగ పావని భారీ విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై 11,929 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. భారీ ఆధిక్యంతో విజయం సాధించడంతో జనసేన శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

మామిడికుదురు జడ్పీటీసీగా గొల్లపల్లి అమూల్య ఘన విజయం

11,828 ఓట్ల భారీ మెజార్టీతో విజయకేతనం ..



అమలాపురం, నవంబర్ 7 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : మామిడికుదురు జడ్పీటీసీ ఎన్ని కల్లో గొల్లపల్లి అమూల్య ఘన విజయం సాధించారు. ప్రత్య ర్థులపై 11,828 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. భారీ మెజారిటీతో విజయం సాధించ డంతో ఆమె అనుచరులు, పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.





రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

అగస్త్యాశ్రమ ధర్శనం

నాకు అగస్త్య ఆశ్రమాన్ని దర్శించాలని, ఆయన్ని సేవించాలని ఉంది. ఇక్కడే ఎక్కడో ఆయన ఆశ్రమం యుంటుంది. ఎక్కడ యుంది? అని రాముడు సుతీక్షుడిని అడిగాడు. రామా ! ఈ ఆశ్రమానికి నాల్గు యోజనాల దూరంలో అగస్థాశ్రమం ఉంది. దానికి దక్షిణంగా యోజనం వెళ్ళితే అగస్త్య భ్రాత యొక్క ఆశ్రమం తగులుతుంది. అక్కడ సీత లక్ష్మణులు బాగా ఆనందిస్తారు. ఒక్క రాత్రి అక్కడ గడిపి వెళ్ళండి అని చెప్పెను సుతీక్షుడు. ఇక్కడకు నాల్గు యోజనాల దూరంగా అది పురుషార్థాలలో నాల్గవది యగు మోక్ష పురుషార్థం అని అర్థం. అది పరమాత్మ స్థానం. యోజనం అనగా కూడిక, ఒక దానితో ఒకటి కలయిక అని అర్థం. ధర్మ, అర్థ, కామ, మోక్షాలలో ఆ నాల్గు పురుషార్థాల కలయికే మోక్షపురుషార్థం. ఒక దానితో ఒకటి సాధించడమే యోజనం అని అర్థం. 'అగస్త్య ఆశ్రమం' అని వ్రాస్తుంటారు అది తప్పు. అగస్త్య అన్నది సరైన పదం. అగస్త్య అనగా చలనం లేని స్థితి. అచలం. నిశ్చలస్థితిలో యుండేది. స్వస్వరూపం జ్ఞానం పొందే స్థితి. అంటే పరమ ఆత్మస్థితి. దానికి ముందు అగస్త్య భ్రాత ఆశ్రమం యుంది. అనగా జీవాత్మ స్థానం యుంది అని అర్థం. దాన్ని ముందు చూసి, తర్వాత అగస్త్య ఆశ్రమం వెళ్ళాలి అనగా ముందు జీవాత్మ స్థానాన్ని ఎరిగితేనే స్వస్వరూప దర్శనం అని అర్థం. జీవాత్మ అనగా అహం స్ఫూర్తి కాన అగస్త్య భ్రాత అనగా జీవాత్మ. జీవాత్మ వాసనావృతమై మాయావరణలో ఉంటుంది. మాయావరణమును వీడితే పరమాత్మ. పరమాత్మకు జీవాత్మ యోజనం దూరంలో యుంది. అవి రెండు ఒక దానితో ఒకటి కలియుటే యోజనం. అహం స్ఫురణం హృదయ కోశానికి దక్షిణంగా వుందని 'రమణ' మహర్షులు సెలవిచ్చారు. 'అహం' అనే దానిని తెలుసుకుంటే (నిన్ను నీవు తెలుసుకుంటే) ఆత్మ దానికదే తెలియబడుతుంది. మాయావృతంగా యున్న అహంను పరమాత్మగా తెలుసుకుని, గురుకృపతో దర్శించుటే మాయను తొలగింప చేయుట. అదే పరమాత్మ సాక్షాత్కారానికి మార్గం. అలా తప్ప ప్రత్యేకంగా నిర్గుణ, నిరంజన, నిర్వికార, నిశ్చలతత్త్వమైన పరమాత్మను సద్గురు కృపతో గ్రహించినపుడే బోధపడుతుంది. ఒక్కరాత్రి అక్కడ గడిపి వెళ్ళండి అన్న దాన్ని అంతరార్థం మాయ యొక్క తత్వాన్ని తెలుసుకుని అహం స్ఫురణ పొందాలి అని సాధకునకు ఆత్మసాక్షాత్కారానికి మార్గం చెప్పడమే సుతీక్షుడు అగస్త్యాశ్రమ, అగస్త్యభ్రాత ఆశ్రమాల మార్గం చెప్పడం. సుతీక్షుడు అంటే ముక్తిని గూర్చి తీవ్రమైన సాధన అని చెప్పుకున్నాం. ఆ తీవ్రత కల్గినపుడు మాయావరణాన్ని ఛేదించి సాధకుడు 'అహం' స్ఫూర్తితో ఆత్మసాక్షాత్కారాన్ని పొందుతాడు. అన్న రహస్యాన్ని తెలియాలి. సీతాలక్ష్మణులు బాగా ఆనందిస్తారు. అనగా అంతరార్థం. ప్రకృతి రూపమైన సీత, జీవాత్మరూపమైన లక్ష్మణుడు ఇరువురూ మాయా రూపాలే కావున వారి స్వస్థానం అహంకారమే కనుక వారి స్వస్థానంలో యుండటానికి వారు ఇష్టపడి ఆనందిస్తారు అని అర్థం. పరమాత్మ అగోచరుడు కాన నిశ్చలస్థితితో ప్రకృతి నుండి, జీవాత్మ నుండి, అహం స్థితిలో నుండియే పరమాత్మను తెలియడం, దర్శించడం నేర్చుకోవాలి అన్న సంగతి అగస్త్య, అగస్త్యభ్రాత ఆశ్రమాలలోని అంతరార్థం.

ఇల్వల, వాతాపుల కథ

ఇల్వల, వాతాపులనే రాక్షసులు ఇద్దరూ ఈ అరణ్యమార్గంలో పయనిస్తూ వచ్చే, పోయే మహర్షులను భోజనాన్ని పిలిచి, వాతాపిని మేకగా మార్చి ఆ మేకమాసం వండి మునులకు వడ్డించి, భోజనం అయిన తర్వాత వాతాపే బయటకు రా ! అని ఇల్వలుడు పిలిస్తే వాతాపి మునుల పొట్ట చీల్చుకుని బైటకు వచ్చేవాడు. ఆ తర్వాత ఆ రాక్షసులిద్దరూ చనిపోయిన మునుల మాంసాన్ని పీక్కు తినేవారు. అటులనే అగస్త్య మహాముునికి కూడా వడ్డించగా, అగస్త్య మహాముని వాతాపి జీర్ణం అని పొట్ట సవరించుకొనగా వాతాపి ఇక పొట్టలో నుండి బయటకు రాడు. అగస్త్యుని మహిమ తెలిసిన ఇల్వలుడు పారిపోతుండగా కంటిచూపుతో ఇల్వలుని అగస్త్యుడు దగ్ధం చేస్తాడు. ఇల్వలుడు అనగా అంతరార్థం మాయా ప్రకృతి. వాతాపి అనగా జనన మరణాల పరిభ్రమణం. ఇక్కడ అంతరార్థం ఏమనగా ప్రకృతియందు కోరిక గలిగిన వాడు మాయలో చిక్కి జనన మరణాల బారిన పడుతున్నాడు అని అర్థం. అగస్త్యుడు వారిరువురుని నాశనం చేశాడు. అనగా అగస్త్యభావం అచలస్థితి, నిశ్చలస్థితి. నిశ్చలతత్వం యొక్క సాక్షాత్కారం కల్గినప్పటి దశ నుండి స్థితి సాధించాక ఇక సాధకుడు మాయాప్రకృతులు చేత వచ్చే జనన మరణ పరిభ్రమణం నశించి ముక్తిస్థితికి చేరు తాడని అర్థం. నిశ్చలతత్వం వల్ల బ్రహ్మసాక్షాత్కారం సాధించిన అనగా అగస్త్య దర్శనమైనప్పుడు కోరికలు, వాసనలు నశించి ముక్తిమార్గంలో జనన మరణ రాహిత్య మార్గాన్ని సాధకుడు పొందుతాడని ఇల్వలుడు, వాతాపిలను అగస్త్యుడు నాశనం చేశాడనే కథలోని అంతరార్థం. (ఇంకా ఉంది)

పలాస నియోజకవర్గంలో కూటమి హవా!

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఘన విజయం.. 56 ఎంపీటీసీ స్థానాల్లో 42 కూటమి ఖాతాలోకి

మూడు జడ్పీటీసీ స్థానాలూ కైవసం.. వైసీపీకి 12 ఎంపీటీసీ స్థానాలకే పరిమితం



పలాస, నవంబర్ 7 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్) : పలాస నియోజకవర్గంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి స్పష్టమైన ఆధిక్యాన్ని చాటుకుంది. నియోజకవర్గ పరిధిలోని పలాస, మందస, వజ్రపుకొత్తూరు మూడు మండలాల్లోనూ కూటమి అభ్యర్థులు అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని విజయకేతనం ఎగురవేశారు. ముఖ్యంగా మూడు జడ్పీటీసీ స్థానాలనూ కూటమి పార్టీలే గెలుచుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరిం చుకుంది. మూడు మండలాల్లో మొత్తం 56 ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కూటమి 42 స్థానాలు, వైఎస్ఆర్సీపీ 12 స్థానాలు, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాల్లో విజయం సాధించారు. జడ్పీటీసీ స్థానాల విషయానికి వస్తే టీడీపీ రెండు, జనసేన ఒక స్థానాన్ని కైవసం చేసుకుని మూడు స్థానాలనూ తన ఖాతాలో వేసుకుంది.

జడ్పీటీసీ స్థానాల్లో కూటమి జయభేరి –

పలాస జడ్పీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి దువ్వాడ సంతోష్ కుమార్ 3,015 ఓట్ల మెజారిటీతో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి బమ్మిడి దుర్యోధనరావుపై విజయం సాధించారు. వజ్రపుకొత్తూరు జడ్పీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి గుంటు విజయ్ 12,366 ఓట్ల భారీ మెజారిటీతో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి వంక రాజుపై గెలుపొందారు. మందస జడ్పీటీసీ స్థానంలో జనసేన అభ్యర్థి బుడుగు జ్యోతి 1,768 ఓట్ల మెజారిటీతో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి మడియా జయశ్రీపై విజయం సాధించారు.

పలాస మండలంలో టీడీపీ ఆధిపత్యం –

పలాస మండలంలోని మొత్తం 11 ప్రాదేశిక స్థానాల్లో టీడీపీ తొమ్మిది స్థానాలను కైవసం చేసుకోగా, వైఎస్ఆర్సీపీ రెండు స్థానాలతో సరిపెట్టుకుంది. బ్రాహ్మణతర్ల, బొడ్డపాడు, గురుదాసుపురం, కేదారిపురం, లక్ష్మీపురం, లొద్దభద్ర, మాకన్నపల్లి, పెదంచల, రెంటికోట స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. చినంచల, టెక్కలిపట్నం స్థానాలను వైఎస్ఆర్సీపీ గెలుచుకుంది.

మందసలోనూ టీడీపీ మెజారిటీ –

మందస మండలంలోని 24 ప్రాదేశిక స్థానాల్లో టీడీపీ 14 స్థానాలను, వైఎస్ఆర్సీపీ 10 స్థానాలను గెలుచుకున్నాయి. అంబుగాం, బాలిగాం, భేతాళపురం, దున్నవూరు, హరిపురం, జిల్లండ, కొత్తపల్లి, లొహరిబంద, మందస-1, మందస-2, మూలుపాడు, నారాయణపురం, పొత్తంగి, సావికోట స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. బైరసారంగపురం, బెల్లువటియా, కొండలోగాం, కొంకడాపుట్టి, మందస-3, పిడిమందస, రాంపురం, సరియాపల్లి, తాళ్లగురంటి, బుడరసింగి స్థానాలను వైఎస్ఆర్సీపీ కైవసం చేసుకుంది.

వజ్రపుకొత్తూరులో వైసీపీకి ఖాతా లేదు –

వజ్రపుకొత్తూరు మండలంలో కూటమి మరింత బలమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. మొత్తం 21 ప్రాదేశిక స్థానాల్లో టీడీపీ 17, జనసేన రెండు స్థానాలను గెలుచుకోగా, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. ఈ మండలంలో వైఎస్ఆర్సీపీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోవడం విశేషం.

మెట్టూరు, చీపురుపల్లి స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించగా, అక్కుపల్లి, అమలపాడు స్థానాల్లో జనసేన అభ్యర్థులు గెలుపొందారు. రాజాం, బాతపురం, చిన్నవంక, బెండి, అసంతగిరి, వజ్రపుకొత్తూరు, రెయ్యిపాడు, పి.ఎం.పురం, యం.యస్.పేట, పి.జె.పురం, పల్లివూరు, గోవిందపురం, పాతటెక్కలి, సైసూరు, దేవునల్తాడ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. నువ్వలరేవు-1, నువ్వలరేవు-2 స్థానాలు టీడీపీకి ఏకగ్రీవమయ్యాయి. గోవిందపురంలో టీడీపీ అభ్యర్థి, ఎంపీపీ అభ్యర్థి పుచ్చ శోభారాణి 983 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడం విశేషం.

మూడు మండలాల్లోనూ కూటమి పట్టు –

మొత్తంగా పలాస నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా రావడంతో పార్టీ శ్రేణుల్లో విజయోత్సాహం నెలకొంది. ముఖ్యంగా వజ్రపుకొత్తూరులో వైఎస్ఆర్సీపీ ఖాతా తెరవలేకపోవడం, మూడు జడ్పీటీసీ స్థానాలూ కూటమి గెలుచుకోవడం ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పరిణా మాలుగా నిలిచాయి. ఈ ఫలితాలు రానున్న స్థానిక రాజకీయ పరిణామాలపై కూడా ప్రభావం చూపే అవకాశముంది.

ఎన్నికల్లో గెలుపోటములు సహజం.. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు : బమ్మిడి దుర్యోధనరావు



పలాస, నవంబర్ 7 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్): ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని వైఎస్సార్సీపీ నాయకుడు బమ్మిడి దుర్యోధనరావు అన్నారు. ఎన్నికల సమయంలో తనకు మద్దతుగా నిలిచి, విజయానికి కృషి చేసినా, ఓటమి ఎదురైనా తన వెంట నడిచిన వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, సన్నిహితులకు పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో తనకు అండగా నిలిచి, ఎంతో అభిమానంతో సహకరించిన ప్రతి ఒక్కరి ప్రేమాభిమానాలను ఎప్పటికీ మరచిపోలేనని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా ప్రజలతో తన అనుబంధం కొనసాగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు.

ఐ.పోలవరం జెడ్పీటీసీగా టీడీపీ అభ్యర్థి

బీర సత్యకుమారి ఘన విజయం



ఐ పోలవరం, నవంబర్ 7 (సత్య దీపిక ఉదయం విలేకరి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ పోలవరం మండలం జెడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి బీర సత్య కుమారి ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై 9,213 ఓట్ల భారీ మెజార్టీతో గెలు పొందారు. ఈ విజయంతో టీడీపీ శ్రేణుల్లో, అభిమానుల్లో ఆనందో త్సాహాలు వెల్లివిరిశాయి.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి

విజయకేతనం.. టీడీపీ కార్యాలయంలో సంబరాలు!



పలాస, నవంబర్ 7 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్): పలాస నియోజకవర్గంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించిన నేపథ్యంలో పలాస పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గెలుపొందిన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థు లతో కలిసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల మధ్య విజయాన్ని వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పలాస నియోజకవర్గంలోని మూడు మండలాల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే గౌతు శిరీష, వెంకన్న చౌదరి,పలువురు టీడీపీ నాయకులు, గెలుపొందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమా నులు పాల్గొన్నారు.

ఎంపిటిసి ఎన్నికల్లో కూటమి కి - 13 వైయస్సార్సీపి - 2

తాళ్లపూడి 7 నవంబర్ సత్య దీపిక ఉదయం:- ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారు. తాళ్లపూడి మండలంలోని 15 సిగ్మెంట్లలో తాడిపూడి సిగ్మెంట్ లో తాళ్లపూడి ఎంపీపీ అభ్యర్థి నామా నాగ శంకర రాణి ఏకగ్రీవం కాగా మిగతా 14 సిగ్మెంట్స్ లో కూటమిలోని టీడీపీకి 9, జనసేన 3, బిజెపి 1 వైకాపా 2 విజయం సాధించాయి. తాళ్లపూడి నామన రవికుమార్, గుండుబోగుల దుర్గా నాగిని, ప్రక్కిలంక దేరా పద్మ, గజ్జరం ఎల్లిన శ్రీనివాసరావు, అన్నదే వరపేట.1 చెవ్వూరు రాము, అన్న దేవరపేట.2 కొత్తపల్లి సునీత, పోచవరం ఉప్పలపాటి నాగలీల,వేగేశ్వరపురం1చదలవాడ గన్నెమ్మ, వేగేశ్వరపురం 2 ఇండుగుల విజయవరలక్ష్మి, తిరుగుడుమెట్ట, బల్లిపాడు పూజారి శివ పార్వతి, పెద్దేవం.1 కల్లూరి సుబ్రహ్మణ్యం, పెద్దేవం.2 గెడ్డం. పద్మ, మలక పల్లి1గెడ్డం వేగులియ్య, మలకపల్లి2 గెడ్డం చినబాబు, జెడ్.పిటిసిగా కొక్కిరిగడ్డ అనంతలక్ష్మి విజయం సాధించారు.

భోగాది రమాదేవికి జడ్పీ చైర్‌పర్సన్‌గా అవకాశం ఇవ్వాలి!

నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్

మచిలీపట్నం, నవంబర్ 7 (సత్యదీపిక ఉదయం బ్యూరో) : భారతీయ జనతా పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు, నిస్వార్థ ప్రజా సేవకు మరోపేరు భోగాది రమాదేవికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ జాతీయ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్ కోరారు. బీజేపీ ఆవిర్భావం నుంచి పార్టీకి విధేయులుగా కొనసాగుతున్న ప్రతిష్ఠాత్మక కుటుంబం నుంచి వచ్చిన ఆమె, గత నాలుగు దశాబ్దాలుగా పార్టీకి విశిష్ట సేవలు అందిస్తున్న నిబద్ధత కలిగిన ఆదర్శ నాయకురాలని కొనియాడారు. జడ్పీ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పిస్తే కృష్ణా జిల్లాలో పార్టీ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేయడంతో పాటు, ఆ పదవికే వన్నె తీసుకురాగల సమర్థురాలని పేర్కొన్నారు. జాతీయ సెన్సార్ బోర్డు సభ్యురాలిగా ఆమె విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. నాగాయలంక మండలం గుల్లలమోదలో కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలో క్షిపణి ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి భోగాది రమాదేవి చేసిన కృషి ఎనలేనిదని బడే ప్రభాకర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. నాగాయలంక జడ్పీటీసీ స్థానానికి భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసిన భోగాది రమాదేవి అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శనివారం మచిలీపట్నంలోని



కృష్ణా జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈఓ చేతుల మీదుగా జడ్పీటీసీగా ఎన్నికైనట్లు ధ్రువీకరించే ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా బడే ప్రభాకర్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధతకు ప్రతీకగా నిలిచే భోగాది రమాదేవికి జడ్పీ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించాలని కోరారు. ఇందుకోసం జిల్లాలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అమలాపురం నియోజకవర్గంలో కూటమి విజయదుందుభి

- మూడు మండలాల్లో భారీ మెజార్టీలతో జనసేన, టీడీపీ అభ్యర్థుల ఘన విజయం



అమలాపురం, నవంబర్ 7 (సత్య దీపిక ఉదయం విలేకరి): జిల్లాలో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థులు విజయ కేతనం ఎగురవేశారు. మూడు మండలాల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీలతో విజయం సాధించి తమ ఆధిక్యతను చాటుకున్నారు. అల్లవరం మండలంలో జనసేన జడ్పీటీసీ అభ్యర్థి గుర్రం గోపాలకృష్ణ





కుమార్ తన సమీప ప్రత్యర్థిపై 7,047 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఉప్పలగుప్తం మండలంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దేశంశెట్టి నాగరత్నకుమారి 7,710 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. అదేవిధంగా అమలాపురం మండ లంలో జనసేన జడ్పీటీసీ అభ్యర్థి లింగోలు నాగపావని (పండు) 11,970 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. మూడు మండలాల్లోనూ కూటమి అభ్యర్థులు గణనీయమైన ఆధిక్యతతో గెలుపొందడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ విజయాలతో జనసేన, తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. పలుచోట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థులకు ప్రజలు అందించిన ఈ విజయాన్ని ఆయా పార్టీల నాయకులు ప్రజా మద్దతుకు నిదర్శనంగా అభివర్ణించారు.

కార్యకర్తలే నా బలం - జీలుగుమిల్లి మండల చారిత్రాత్మక విజయం జగనన్న పాలనకు ప్రజల పట్టాభిషేకం : వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొల్లూరి రాంబాబు

జీలుగుమిల్లి నవంబర్ 7 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – జీలుగుమిల్లి మండల పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాధించిన క్లీన్ స్వీప్ విజయంపై పార్టీ సీనియర్ నాయకుడు కొల్లూరి రాంబాబు ఒక అధికారిక ప్రకటన ప్రెస్ నోట్ విడుదల చేశారు. మండలంలోని ఒక జెడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు మొత్తం 9 ఎంపీటీసీ స్థానాలకు గానూ ఏడుగురు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దర్భగూడెం ఎంపీటీసీ స్థానంలో సున్నం ఉషారాణిని 640 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించి, ఈ ప్రాంతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని కంచుకోటని మరోసారి నిరూపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు, మహిళలకు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. కొల్లూరి రాంబాబు తన ప్రెస్ నోట్‌లో క్షేత్రస్థాయి క్యాడర్‌ను కొనియాడుతూ భావోద్వేగపూరితమైన వ్యాఖ్యలు చేశారు. “ఈ ఎన్నికల సమరంలో రాత్రింబవళ్లు అనక, ప్రతిపక్షాల వ్యూహాలను తిప్పికొడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను గుండెల్లో మోసిన నా కార్యకర్త సోదరులకు, నన్ను సొంత బిడ్డలా ఆదరించి ఓటు వేసిన మహిళలకు, నా వెనుక నిలిచిన నా కుటుంబ సభ్యులకు, పార్టీ అభిమానులకు మరియు దర్భగూడెం గ్రామ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అభినందనలు” అని పేర్కొన్నారు. కార్యకర్తల క్రమశిక్షణ, నిరంతర శ్రమే ఈ విజయానికి అసలైన బలాన్ని ఇచ్చాయని ఆయన స్పష్టం చేశారు.

నేతల సమన్వయం – పోలవరం కేడర్‌కు శుభాకాంక్షలు: ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మరియు సతీమణి వైఎస్సార్‌సీపీ నాయకురాలు తెల్లం రాజ్యలక్ష్మి దిశా నిర్దేశాన్ని కొల్లూరి రాంబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు స్వయంగా ప్రచార బరిలోకి దిగి క్యాడర్‌లో నింపిన ఉత్సాహం, తెల్లం రాజ్యలక్ష్మి గారి సమన్వయం వల్లే నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్‌సీపీ ఈ స్థాయి ప్రభంజనాన్ని



సృష్టించిందన్నారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాకారం చేసిన పోలవరం నియోజకవర్గ కేడర్ మొత్తానికి రాంబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నేతల వ్యూహాలు, కేడర్ కష్టం ఒక తాటిపైకి రావడం వల్లే ఈ అద్భుత ఫలితం సాధ్యమైందని చెప్పారు. రేపటి ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తి -- 24 గంటలూ ప్రజా సేవలోనే: ముఖ్యమంత్రి జగనన్న అందించిన గడప గడపకూ సంక్షేమ పాలన, నవరత్నాల పథకాలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్షగా నిలిచాయని కొల్లూరి రాంబాబు అన్నారు. ఇదే విజయ పరంపరను ముమ్ముందు కూడా కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రేపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా నియోజకవర్గ కేడర్ మరియు ప్రజలు ఇదే స్ఫూర్తితో నిలిచి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మద్దతును అందిస్తారని తాను బలంగా ఆశిస్తున్నట్లు రాంబాబు పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం జెడ్పీటీసీ, ఏడుగురు ఎంపీటీసీ అభ్యర్థుల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తామని, వైఎస్సార్ సీపీ నాయకత్వం ప్రజలకు ఎల్లప్పుడూ 24 గంటలూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.











జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి






- ప్రతిష్టాత్మక ప్రదర్శనలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..
రైతులు, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహమే లక్ష్యం



హకీంపేటలో మెగా రైతు మేళా పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం

హైదరాబాదు,సత్యదీపిక ఉదయం :

రైతులు, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహమే లక్ష్యంగా రైతు మేళాను ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు.శనివారంరాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లలో వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక పరికరాలు, పనిముట్లు, ఇతర వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఉత్పత్తులతో పాటు పారిశ్రామిక ఉత్పత్తులు, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు చెందిన సాంకేతిక పరిజ్ఞానం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన వనరులు, వ్యవసాయ ఆధారిత ఇతర పారిశ్రామిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మెగా రైతు మేళా ప్రారంభోత్సవంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దామోదర రాజనర్సింహా, తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,వాకిటి శ్రీహరి, ఎంపీలు, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ఎస్ఐఆర్-2026 జాబితాలో చోటు పొందని ఓటర్లకు మరో అవకాశం కల్పించాలి

- నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ కేటగిరీలలో గుర్తించబడిన వారిక మరో అవకాశం
- ప్రతి అర్హులైన ఓటరుకు అవకాశం కల్పించాలి
- ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసి నివేదిక సమర్పించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

8లో

కొడంగల్ పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి!

- RARE ప్రణాళికలో భాగంగా పారిశ్రామిక ప్రదర్శనకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్‌రెడ్డి..
గ్రామీణ ఆర్థికాభివృద్ధికి బాటలు.

హైదరాబాదు బ్యూరో,సత్యదీపిక ఉదయం :

తెలంగాణలోని రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (RARE)లో భాగంగా కొడంగల్‌ను 'ఇండస్ట్రియల్ హబ్'గా



తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు.పారిశ్రామిక ప్రగతికి కొడంగల్ ప్రాంతంలో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఈ ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారు.ఈ హబ్‌కు సంబంధించి హకీంపేటలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దామోదర రాజనర్సింహా , తుమ్మల నాగేశ్వర రావు , దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

8

కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి

- మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

8లో



ఎన్‌హెచ్-63పై ప్రమాద స్థలాన్ని పరిశీలించిన డీసీపీ

- గుడిపేట పెట్రోల్ పంపు వద్ద రోడ్డు ప్రమాద ఘటనపై ఆరా తీసిన మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్.

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం గుడిపేట పెట్రోల్ పంపు సమీపంలోని NH-63పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును,ప్రమాదానికి గల కారణాలను, ఇప్పటివరకు సేకరించిన వివరాలను మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, పూర్తి వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు.వివరాలు ఇలా ఉన్నాయి మంచిర్యాల వైపు నుంచి ఒక ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు లక్షెట్టిపేట వైపు వెళ్తున్నారు. గుడిపేట పెట్రోల్ పంపు సమీపంలో అదే దిశలో వెళ్తున్న టిప్పర్‌ను ఓవర్‌టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనం టిప్పర్‌ను ఢీకొని రోడ్డుపై పడిపోయింది.ఈ సమయంలో టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా వాహనం నడపడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వారిపై నుంచి టిప్పర్ వెళ్లింది.ఈ ప్రమాదంలో సోహైల్ అఫ్రోజ్, మరో వ్యక్తి సంఘటనా స్థలంలోనే మృతి చెందగా,వేల్పుల సిద్ధార్థ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ ఘటనలో మొత్తం ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనపై హాజీపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు గురైన వారికి మరో అవకాశం

ఎన్యుమరేషన్ ఫారం సమర్పించి ఓటు హక్కును పునరుద్ధరించుకోవాలి- రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి


అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగింపునకు గురైన వారికి తమ ఓటు హక్కును తిరిగి పొందేందుకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం



హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏఎస్‌డీ జాబితాలో పేర్లు ఉన్నవారు మరోసారి ఎన్యుమరేషన్ ఫారం నింపి సమర్పించడం ద్వారా ఓటరు జాబితాలో తమ పేరును పునరుద్ధరించుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్ మాట్లాడుతూ, ఏఎస్‌డీ జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం, గ్రామపంచాయతీ నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు, ఓటర్లందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఏఎస్‌డీ జాబితాలో పేర్లు ఉండి, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారు నిబంధనల ప్రకారం ఫారం-సి ద్వారా మరోసారి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియపై నియోజకవర్గ, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పూర్తి వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు చేపట్టి, ఈ నెల 21వ తేదీలోగా సంబంధిత ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు గురైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు రెవెన్యూ కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, ఎన్నికల పర్యవేక్షణ అధికారి నలందప్రియ, నాయబ్ తహసీల్దార్ మధుసూదన్, వివిధ మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




ఆసిఫాబాద్ జిల్లాలో ASDD జాబితాలో 48,139 మంది ఓటర్లు

- అర్హులైన ఓటర్లకు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు మరో అవకాశం- బూత్ లెవల్ ఏజెంట్లు ఇంటింటికి వెళ్లి వివరాలు ధ్రువీకరించి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్


ఆసిఫాబాద్, సత్యదీపిక ఉదయం :

రాష్ట్రంలో ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎన్నికల జాబితాల ప్రస్తుత పరిస్థితి, ASDD (గైర్హాజరు, వలస వెళ్లిన లేదా మరణించిన) జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలు, అర్హులైన పౌరులకు తిరిగి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించడం వంటి అంశాలపై చర్చించారు.ప్రత్యేక సవరణ ప్రక్రియలో ASDD జాబితాలో ఉన్న ఓటర్లకు తమ పేర్లను తిరిగి ఎన్నికల జాబితాలో నమోదు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు సుదర్శన్ రెడ్డి తెలిపారు. అర్హులైన



పౌరులెవరూ ఓటరు జాబితాలో పేరు కోల్పోకుండా, తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బూత్ లెవల్ ఏజెంట్లు (BLAs)) ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, తమ పరిధిలోని పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ASDD జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలను ఇంటింటికి వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత వ్యక్తులను సంప్రదించి వారి ప్రస్తుత నివాసం, వలసలు, ఇతర వివరాలను ధ్రువీకరించాలని, అర్హులైన ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించి అవసరమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు.ఎన్నికల జాబితాల ఖచ్చితత్వం కోసం బూత్ స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఇంటింటి సర్వే సమయంలో ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి, అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. హరిత జిల్లాలో ఎన్నికల జాబితాల పరిస్థితిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 48,139 మంది ఓటర్లను గుర్తించినట్లు తెలిపారు. వీరి వివరాల పరిశీలన, ఎన్నికల జాబితాల సవరణకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు.ప్రత్యేక సవరణ ప్రక్రియలో అర్హులైన పౌరులందరికీ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు, ఓటు హక్కును కాపాడుకునేందుకు తగిన అవకాశం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారుల మధ్య సమన్వయంతో మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఎన్నికల జాబితాల్లో లోపాలను గుర్తించడం, ఓటర్ల వివరాలను ధ్రువీకరించడం, అర్హులైన పౌరులను జాబితాలో చేర్చడం ద్వారా ఎన్నికల జాబితాలను ఖచ్చితమైనవి, పారదర్శకమైనవి, సమగ్రంగా రూపొందించడమే వీడియో కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికాజిల్ల, హరిత, ఆసిఫాబాద్ తహసీల్దార్ మహమ్మద్ రియాజ్ అలీ, జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్యాంలాల్, ఎన్నికల విభాగం సభ్యుడు మసూర్ హుస్సేన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్-2026 జాబితాలో చోటు పొందని ఓటర్లకు మరో అవకాశం కల్పించాలి



- నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ కేటగిరీలలో గుర్తించబడిన వారిక మరో అవకాశం - ప్రతి అర్హులైన ఓటరుకు అవకాశం కల్పించాలి - ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసి నివేదిక సమర్పించాలి - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 జాబితాలో చోటు పొందని అర్హత గల ఓటర్లకు మరొక అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ కేటగిరీలలో గుర్తించబడి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని ఓటర్లకు తుది ఓటరు జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో అర్హులైన ఓటర్ల జాబితాను ప్రదర్శించాలని, ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను సంప్రదించి, ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి వాటిని సమర్పించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే నివాసం మారకుండా ఉన్న ఓటర్లు సంబంధిత ప్రకటనతో పాటు ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించవచ్చని, రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన వారు కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఈ ఎస్ ఐ నెట్ యాప్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రతి అర్హులైన ఓటరుకు అవకాశం కల్పించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు.

ఎ.ఎస్.డి.డి. కేటగిరీలలో గుర్తించబడి ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని ఓటర్లకు మరో అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనుబంధం ఎ ద్వారా ఓటర్లు తమ పేరు, ఓటరు గుర్తింపు సంఖ్య, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తదితర సమాచారంతో కూడిన ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, అనుబంధం బి ద్వారా గతంలో ఎన్యుమరేషన్ ఫారం సమర్పించలేకపోయినా, ప్రస్తుతం అదే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు ఫారం సమర్పించలేకపోయిన కారణాన్ని వివరిస్తూ ఈ ప్రకటన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. అనుబంధం సి ద్వారా రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన ఓటర్లు తమ పాత చిరునామా, కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో పాటు నివాస ధ్రువీకరణ పత్రాన్ని జతచేసి ఈ ప్రకటన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. సంబంధిత ఈ ఆర్ ఓ/ఎ ఈ ఆర్ ఓ/బి ఎల్ ఓ అధికారులకు ఈ పత్రాలను సమర్పించవచ్చని, యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కొత్త నమోదు కోసం ఫారం-6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించవలసిన అవసరం లేదని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించేలా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని, ఈ ప్రక్రియను మీరు నేత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో 1.15 లక్షల మంది ఎ.ఎస్.డి.డి. ఓటర్లను గుర్తించడం జరిగిందని, సంబంధించిన జాబితాలను ఇప్పటికే సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించే ప్రక్రియపై జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, గడువు పొడిగింపు, దరఖాస్తుల సమర్పణ విధానంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎ ఎస్ డి డి జాబితాలో ఉన్న ఓటర్లను సంప్రదించి, వారికి అనుబంధ ఫారాలను అవసరాన్ని బట్టి ప్రకటన పత్రాల సమర్పణ విధానాన్ని వివరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు తుది ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా శ్రేయస్సులో భాగంగా బియ్యం ధరల నియంత్రణ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,నవంబర్ 7, సత్యదీపిక ఉదయం :

ప్రజా శ్రేయస్సులో భాగంగా ప్రభుత్వం బియ్యం ధరల నియంత్రణ చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న



పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. న్యూ రైస్ బ్యాగ్ ను 1 వేయి 326 రూపాయలు, పాత బియ్యంను 1 వేయి 612 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం బస్తా 1 వేయి 872 రూపాయలు, జై శ్రీరామ్ పాత బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల,నవంబర్ 7, సత్యదీపిక ఉదయం :

ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి, ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా



అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల పురోగతి, జి.ఓ. నెం. 59 దరఖాస్తుల పరిష్కారం, భూసేకరణ ప్రక్రియ, భూ భారతి ఫైళ్ల పరిష్కారం, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఫైళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సంబంధిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

షిఫ్టెడ్ ఓటర్లు ఈ నెల 21లోగా వివరాలు సరిచేసుకోవాలి

బీఎల్ఓలను సంప్రదించి ఎన్యూమరేషన్ ఫారాల్లో తప్పులు సవరించుకోవాలి.

బెల్లంపల్లి, నవంబర్ 07, సత్య దీపిక ఉదయం:

ఎన్నికల సంఘం నిర్వహించిన ఎస్ఐఆర్ (ఎస్ఐఆర్) సర్వేలో భాగంగా షిఫ్టెడ్ కేటగిరీలో నమోదైన ఓటర్లకు తమ వివరాలను మరోసారి పరిశీలించుకుని సవరణలు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు బెల్లంపల్లి ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) తెలిపారు. ఈ నెల 21వ తేదీలోగా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్లను (బిఎల్ఓ) సంప్రదించి తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఎస్ఐఆర్ సర్వేలో భాగంగా ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గైర్హాజరైన ఓటర్లు (అబ్సెంట్), ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు (షిఫ్టెడ్), మరణించిన ఓటర్లు (డెత్), ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరు నమోదైన ద్వంద్వ ఓటర్లను (డబుల్ ఓటర్స్) గుర్తించారు. వీరందరినీ ఏఎస్‌డీ (ఏఎస్డి) కేటగిరీ కింద నమోదు చేయడంతో పాటు,సంబంధిత ఎన్యూమరేషన్ ఫారాలను అన్‌కలెక్టబుల్‌గా నమోదు చేయడం జరిగింది. అయితే, షిఫ్టెడ్ కేటగిరీలో నమోదైన ఓటర్లకు సంబంధించి మరోసారి క్షేత్రస్థాయిలో వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు చేసుకునేందుకు ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాల ప్రకారం అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో బెల్లంపల్లి మండల పరిధిలోని షిఫ్టెడ్ కేటగిరీ ఓటర్లు తమ పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలను సంబంధిత బీఎల్ఓల ద్వారా తిరిగి పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల్లో తప్పుగా నమోదైన వివరాలు ఉన్నా, తాము వలస వెళ్లిన ఓటర్ల జాబితాలో పొరపాటున చేరినట్లు భావించినా వెంటనే సంబంధిత బీఎల్ఓను సంప్రదించి అవసరమైన సవరణలు చేసుకోవాలని కోరారు.

కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి

- మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

లక్ష్మణచందా మండలం కంజర్ గ్రామ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కార విషయంపై లక్ష్మణచందా తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన భూ సమస్యల దరఖాస్తుల సంఖ్య, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి



దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి వివరాలు క్లుప్తంగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల వివరాలన్నీ పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు.

మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి:

మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి వచ్చే దరఖాస్తులన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అవసరమైతే దరఖాస్తులను పై స్థాయికి పంపాలని తెలిపారు. మండలంలో భూముల రీ సర్వే ప్రక్రియను సమీక్షించారు. భూముల రీ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తహసీల్దార్ కార్యాలయానికి ఆనుకొని నిర్మిస్తున్న అదనపు కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట మాధవ రావు, ఆర్డీవో దేవీదాస్, తహసీల్దార్ సరిత, ఎంపిడివో వనజ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి!

(RARE) ప్రణాళికలో భాగంగా పారిశ్రామిక ప్రదర్శనకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్‌రెడ్డి.. గ్రామీణ ఆర్థికాభివృద్ధికి బాటలు.

మొదటి పేజీ తరువాయి..

పరిశ్రమలు హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకే పరిమితం కాకుండా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించి, స్థానిక యువతకు తమ ప్రాంతంలోనే ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కొడంగల్ ఇండస్ట్రియల్ హబ్ ను 943.34 ఎకరాల విస్తీర్ణంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలను ఆకర్షించేలా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయనున్నారు. హబ్‌కు అవసరమైన భూసేకరణకు రూ. 220 కోట్లు వ్యయం కాగా, రోడ్లు, నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 441.91 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ హబ్ పరిధిలో ఇప్పటికే రెండు పారిశ్రామలకు భూమి కేటాయించారు.బిర్లాను (Birlanu) లిమిటెడ్ సంస్థకు సంబంధించిన ఫైబర్ సిమెంట్ బోర్డుల తయారీ పరిశ్రమ, ఎకోపామ్ (EcoPalm) ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు సంబంధించిన వెజిటబుల్ ఆయిల్స్, వ్యవసాయ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాల కోసం మొత్తం 96 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ రెండు సంస్థలు దాదాపు రూ. 252.86 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు స్థాపించగా, వీటి ద్వారా దాదాపు 535 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.





దివ్యాంగుల సాధికారత కృషికి రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

మంచిర్యాల, నవంబర్ 7, సత్యదీపిక ఉదయం :

దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారతకు విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు ప్రభుత్వం అందించే రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత కోసం విశేష కృషి చేసిన ఉత్తమ వ్యక్తులు స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర స్థాయి పురస్కారాలను




ప్రధానం చేసి సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు విధానం, నమూనా, పురస్కారాలకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాల కొరకు అధికారిక వెబ్‌సైట్ https://depwdsctgp.telangana.gov.in లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశిత నమూనాలో అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి ఈ నెల 16వ తేదీలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపాలి

- ఆత్మహత్యల నివారణకు విస్తృత అవగాహన కల్పించాలి: కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ఎల్‌నినో ప్రభావంతో పంట నష్టపోయిన రైతుల్లో భరోసా కల్పించాలని, పంట రుణాల రీషెడ్యూలింగ్‌పై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. రైతుల ఆత్మహత్యల నివారణకు గ్రామస్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.శనివారం సంబంధిత శాఖల అధికారులు, డీఆర్‌డీఓ, జెడ్పీ సీఈఓ, డీపీఓ, ఎంపీడీఓలతో నిర్వహించిన జూమ్ సమావేశంలో రైతుల సంక్షేమం, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ, ఆత్మహత్యల నివారణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో 33 శాతానికి పైగా పంట నష్టం జరిగిన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ వేగంగా సేకరించి సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. రైతులు తీసుకున్న పంట రుణాలను బ్యాంకుల ద్వారా రీషెడ్యూల్ చేసేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ



వెసులుబాటుపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలు, బ్యాంకులు కల్పిస్తున్న రుణ సదుపాయాలపై రైతులకు సరైన సమాచారం చేరవేయాలన్నారు. గ్రామాల్లో దండోరా వేయించాలి, విస్తృత ప్రచారం చేపట్టాలని డీపీఓ, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. రైతుల్లో ఉన్న అపోహలు, ఆందోళనలను తొలగించి ధైర్యం కల్పించాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆత్మహత్యల నివారణకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం పింఛన్ దరఖాస్తులు, దివ్యాంగుల యూడీఐడీ ధ్రువీకరణ పత్రాలు, బీడీ కార్మికుల పింఛన్లపై సమీక్షించారు. అనర్హులు, సందేహాస్పదంగా ఉన్న కేసులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ జరపాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలి .. ఎలుక రాం చందర్ ఆకాంక్ష

తాండూరు,నవంబర్07,సత్యదీపిక ఉదయం



బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు తాండూరు మండల బిఆరెస్ సీనియర్ నాయకులు ఎలుక రాం చందర్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రజలందరిలో ఐక్యత, సోదరభావం, సానుకూల ఆలోచనలు పెంపొందించాలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు, ఎస్ఎస్ప ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ టీఎస్ పోరాటం,
- 2023 జూలై నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలి,
- కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెల్త్ కార్డులు, కనీస టైమ్ స్కేల్ కల్పించాలి
- జిల్లా అధ్యక్షుడు ఆడే ప్రకాష్

ఆసిఫాబాద్, నవంబర్ 7,సత్యదీపిక ఉదయం :

విద్యావ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ టీఎస్ నిరంతరం పోరాటం చేస్తోందని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా



అధ్యక్షుడు ఆడే ప్రకాష్ అన్నారు. ప్రభుత్వం 2023 జూలై నుంచి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సిర్పూర్ (యు) మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేజీబీవీల్లో పనిచేస్తున్న సీఆర్టీ ఉపాధ్యాయులతో వేసవి సెలవుల్లో కూడా విధులు నిర్వహింపజేసి, వారి వేతనాల్లో కోత విధించడం అన్యాయమన్నారు. కేజీబీవీ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు అందించాలని, ఎంఆర్సీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఈ సౌకర్యం కల్పించాలని కోరారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 31 నాటికి ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా వర్క్ అడ్జస్ట్మెంట్ చేపట్టాలని, గత ఏడాది జరిగిన ప్రక్రియలోని లోపాలను సరిదిద్ది మరోసారి సమీక్షించాలని సూచించారు. విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని, సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస టైమ్ స్కేల్ అమలు చేయాలని అన్నారు.కేజీబీవీ మహిళా ఉపాధ్యాయినులకు ఏడాది పొడవునా తమకు అనుకూలమైన సమయంలో వారాంతపు సెలవు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, గత ఏడాది సమ్మె కాలానికి సంబంధించిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. పాఠశాలల పనివేళలను ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈ భూమన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రాతోడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్రం దత్తు, ఉపాధ్యాయులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

తైక్వాండోలో మంచిర్యాల క్రీడాకారుల పతకాల పంట!
- జేఎన్‌టీయూ రాష్ట్రస్థాయి యూనివర్సిటీ క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులు.. ఒక స్వర్ణం, రెండు రజత పతకాలతో జిల్లాకు కీర్తిప్రతిష్ఠలు

మంచిర్యాల,నవంబర్ 5,సత్యదీపిక ఉదయం :

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యూనివర్సిటీ క్రీడా పోటీల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన తైక్వాండో క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలతో మెరిశారు. తమ క్రీడా నైపుణ్యంతో ప్రత్యర్థులను అధిగమించి ఒక బంగారు పతకంతో పాటు రెండు వెండి పతకాలను సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఈ పోటీల్లో వి. అస్మిత 62 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి ప్రథమ స్థానంలో నిలవగా,జి. సాత్విక్ వర్మ 80 కిలోల విభాగంలో, అఖిల్ 62 కిలోల విభాగంలో వెండి పతకాలు కైవసం చేసుకున్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాభిమానులు ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి శిక్షకులు మండ శ్రీనివాస్, నాకిరెడ్డి శ్రవణ్ ప్రసాద్ అందించిన శిక్షణ, ప్రోత్సాహం కీలకమని తెలిపారు.



జైనూర్ మండలంలో ఘనంగా దండారి వేడుకలు

- ఆదివాసీలతో కలిసి సంప్రదాయ నృత్యం చేసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

జైనూర్ ,సత్యదీపిక ఉదయం :





మండలంలోని సుకుడ్‌పల్లి, దేవుగూడ, జాంగం,మని జండాగూడ, గుడామామడ, పాట్నపూర్ గ్రామాల్లో ఆదివాసీల సంప్రదాయ పండుగ దండారి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లో పండుగ సందడి నెలకొనగా, ఆదివాసీలు తమ సంప్రదాయ ఆచారాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తూ దండారి నృత్యాలతో అలరించారు. ఈ వేడుకలకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులతో కలిసి దండారి నృత్యంలో పాల్గొన్నారు.గోండు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దండారి వేడుకల్లో యువకులు, మహిళలు సంప్రదాయ వేషధారణలో ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల దరువులు, సంప్రదాయ నృత్యాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.గ్రామస్తులు ఎమ్మెల్యే కోవ లక్ష్మికి ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఆదివాసీ కళాకారులతో కలిసి ఆమె నృత్యంలో పాల్గొనడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ పెద్దలు, ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

మూడు నెలలుగా కొత్త బస్టాండ్‌లోకి బస్సుల రాకపోకలు బంద్!

- ఎండకు ఎండి.. వానకు తడుస్తూ ప్రయాణికుల అవస్థలు.
- ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై ఎంసీపీఐయూ నాయకుల ఆగ్రహం.

బెల్లంపల్లి, సత్య దీపిక ఉదయం:



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో ఏర్పడిన గుంత కారణంగా గత మూడు నెలలుగా బస్సులు బస్టాండ్‌లోకి రాకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంసీపీఐయూ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పార్టీ నాయకులు కొత్త బస్టాండ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బస్టాండ్‌లో గుంత ఏర్పడటంతో మూడు నెలలుగా బస్సులను లోపలికి అనుమతించడం లేదని, దీంతో ప్రయాణికులు రోడ్డుపైనే బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సమస్య ఏర్పడి నెలలు గడుస్తున్నా మంచిర్యాల, ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్లు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సింగరేణి మైనింగ్ అధికారులు సైతం బస్టాండ్‌ను సందర్శించి పరిశీలించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మంచిర్యాల, ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్లు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్పందించి బస్టాండ్‌లో ఏర్పడిన గుంతకు వెంటనే మరమ్మతులు చేయించి, బస్సులు యథావిధిగా లోపలికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులు చూసి

శ్రమదానం చేసిన బెడ్డల విజయ్ కుమార్



- స్థానిక ఎమ్మెల్యే,కమీషన్ స్పందించాలి

బెల్లంపల్లి, సత్య దీపిక ఉదయం:

బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు రవీంద్రనగర్‌లో కల్వర్టు బ్రిడ్జి వద్ద రహదారి అధ్వానంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో 3వ వార్డు కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ ఆదేశాల మేరకు బెడ్డల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.రవీంద్రనగర్ ప్రజలు రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సమాచారం అందిన వెంటనే స్పందించిన విజయ్ కుమార్, ట్రాక్టర్ల ద్వారా మట్టిని తీసుకువచ్చి రహదారిపై పోయించి తాత్కాలికంగా రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా పాల్గొని శ్రమదానం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ నగర్ చౌరస్తా నుంచి రవీంద్రనగర్ వరకు సీసీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరై, టెండర్ ప్రక్రియ పూర్తయి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించినప్పటికీ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు. కొంతమేర రోడ్డు నిర్మించి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని, రహదారిని కూడా పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గుంతలు, గుంతలతో కూడిన రహదారిపై వాహనాలు దెబ్బతినడంతో పాటు పలువురు కిందపడి గాయాల పాలయ్యారని తెలిపారు. చిన్నపిల్లలకు చేతులు విరిగిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీలు, పాఠశాల విద్యార్థులు, సైకిళ్లపై వెళ్లే పిల్లలు, ఆటో డ్రైవర్లు ఈ మార్గంలో ప్రయాణించేందుకు నానా అవస్థలు పడుతున్నారని వివరించారు.ప్రజల ఇబ్బందులనుదృష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా మట్టిని పోయించి రహదారిని సరిచేసినట్లు తెలిపారు. అయితే ఇది శాశ్వత పరిష్కారం కాదని, అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి, సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి వెంటనే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించాలని కోరారు. 3వ, 17వ వార్డుల ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున, ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజల ఇబ్బందులను తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ కె హరిత

ఆసిఫాబాద్,నవంబర్ 07,సత్యదీపిక ఉదయం :



జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగను పురస్కరించుకొని దీపావళి పండుగ జిల్లా కలెక్టర్ కె హరిత శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో సంతోషం, ఆనందం వెల్లివిరియాలని కోరారు ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని, కాలుష్యాన్ని తగ్గించే విధంగా పండుగను జరుపుకోవాలని, బాణసంచా కాల్చే సమయంలో చిన్న పిల్లలు మహిళలు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు.

ప్రజలకు తక్కువ ధరకే బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
బియ్యం ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు.
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

బెల్లంపల్లి, నవంబర్ 07, సత్య దీపిక ఉదయం:

ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని బియ్యం ధరలను నియంత్రిస్తూ, సామాన్య ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసీల్దార్ కృష్ణతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం విక్రయించాలని, ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే అమ్మకాలు జరపాలని స్పష్టం చేశారు.
ప్రభుత్వ ధరలకు అనుగుణంగా బియ్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించేందుకు రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారులతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాయని, వ్యాపారులు, ట్రేడర్లు అధికారులకు సహకరించాలని కోరారు. బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన విక్రయ కేంద్రం ద్వారా వివిధ రకాల బియ్యాన్ని నిర్ణీత ధరలకు విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు.
విక్రయ కేంద్రంలో నిర్ణయించిన ధరలు:
– బి.పి.టి. న్యూ రైస్ (26 కిలోలు) -- రూ. 1,326– బి.పి.టి. పాత బియ్యం (26 కిలోలు) -- రూ. 1,612– హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం (26 కిలోలు) -- రూ. 1,872– జై శ్రీరామ్ పాత బియ్యం (26 కిలోలు) -- రూ. 2,028.ప్రజలకు నిత్యావసరమైన బియ్యం సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా వ్యాపారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

పెరుగుతున్న నిత్యావసర ధరలతో ఆటో డ్రైవర్లు, సామాన్యులపై ఆర్థిక భారం
- పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరల్లో నిత్యావసర సరుకులు అందించాలి.
- కట్ట రాం కుమార్ మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు.

బెల్లంపల్లి, నవంబర్ 07, సత్య దీపిక ఉదయం:

తెలంగాణ రాష్ట్రంలో బియ్యం, వంటనూనె తదితర నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో ఆటో డ్రైవర్లు, రోజువారీ కూలీలు, సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అమలుతో ఆటో డ్రైవర్ల ఉపాధిపై ప్రభావం పడిందని, ఆదాయం తగ్గి కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు ఆటోలకు ప్రయాణికుల సంఖ్య తగ్గి ఆదాయం పడిపోతుండగా, మరోవైపు బియ్యం, వంటనూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కుటుంబ ఖర్చులు భారంగా మారుతున్నాయి. రోజువారీ సంపాదనతో కుటుంబాన్ని పోషించుకునే కార్మికులు, ఆటో డ్రైవర్లు పెరిగిన ధరలతో కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి నెలకొంటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటో చార్జీల పెంపు విషయంలో ప్రభుత్వం వివిధ అంశాలను పరిశీలిస్తున్నప్పుడు, సామాన్య ప్రజలపై భారం మోపుతున్న నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై కూడా అదే స్థాయిలో దృష్టి సారించాలని కోరుతున్నారు.
వారి ప్రధాన డిమాండ్లు:
1. ఆటో డ్రైవర్లు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు నెలకు 30 కిలోల నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో అందించాలి. 2. ఫ్రీడమ్ వంటనూనె ప్యాకెట్‌ను రూ. 80కే అందించే ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలి. 3. బియ్యం, వంటనూనె తదితర నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి. 4. ఆటో డ్రైవర్లు, కార్మికులు, రోజువారీ కూలీల కుటుంబాలకు ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టాలి.ప్రభుత్వం ఈ సమస్యలను తక్షణమే పరిగణనలోకి తీసుకొని సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆటో డ్రైవర్లు, కార్మికులు, ప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

